


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 17, జూలై 2025 16 పేజీలు


# ఇదేంటి బాస్

## అక్కడ ఇలా.. ఇక్కడ ఎలా

## అంగట్లో ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు

## అక్కడ బిసి... ఇక్కడ ఎస్టి...

2 లో..

ఏజెన్సీ చట్టాలను సొమ్ము చేసుకుంటున్న రెవెన్యూ యంత్రాంగం...

ఆ రెవెన్యూ కార్యాలయం అడ్డాగా అక్రమాలకు బీజం...

మన్యంలో నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల జారీకి

పచ్చ జెండా ఊపిన రెవెన్యూ శాఖ అధికారి..

అక్రమాల లోగుట్టు జగమెరిగిన ఈశ్వరునికే ఎరుక...

ఏజెన్సీ రెవిన్యూ కార్యాలయాల్లో అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. గిరిజనేతరులు కొంతమంది గిరిజనులుగా కుల సర్టిఫికెట్ పొంది గిరిజనులకు చెందాల్సిన అన్ని రాయితీలను పొందుతున్నారు. తప్పుడు ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు అడ్డుపెట్టుకొని గిరిజనులకు చెందాల్సిన భూములను అక్రమంగా సాగు చేసుకుంటున్నారు. అక్రమ బహుళ నిర్మాణాలు చేపడుతున్నారు.ఇదే కాకుండా తప్పుడు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలతో గిరిజనేతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా పెడుతున్నట్టు తెలుస్తుంది.ఆ రెవిన్యూ కార్యాలయం అడ్డాగా.. ఎన్నో అవినీతి అక్రమాలకిబీజం వేస్తున్నారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

# నడిరోడ్డుపై "నవజాత శిశువు"..!

## వదిలివెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

## ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలుడి రక్షణ



2వ పేజీలో...

రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త : జనగామ జిల్లాలో ఓ దారుణ ఘటన చోటుచేసుకుంది.... కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది... పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జిల్లాలో కలకలం సృష్టించింది.

# భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



2వ పేజీలో...

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహో త్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహో త్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు.

# దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

- పిల్లల అవసరాలకు తగినట్లుగా వసతులు ఉండాలి - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16 లో..




## అక్కడ ఇలా.. ఇక్కడ ఎలా

# అంగట్లో ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : ఏజెన్సీ రెవిన్యూ కార్యాలయాల్లో అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. గిరిజనేతరులు కొంతమంది గిరిజనులుగా కుల సర్టిఫికెట్ పొంది గిరిజనులకు చెందాల్సిన అన్ని రాయితీలను పొందుతున్నారు. తప్పుడు ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు అడ్డుపెట్టుకొని గిరిజనులకు చెందాల్సిన భూములను అక్రమంగా సాగు చేసుకుంటున్నారు. అక్రమ బహుళ నిర్మాణాలు చేపడుతున్నారు.ఇదే కాకుండా తప్పుడు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలతో గిరిజనేతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా పెడుతున్నట్టు తెలుస్తుంది.

ఆ రెవిన్యూ కార్యాలయం అడ్డాగా..ఎ న్నో అవినీతి అక్రమాలకి బీజం వేస్తున్నారు.తాహశీల్దార్ పర్యవేక్షణ లోపమా...లేక అక్రమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకొని అక్రమంగా ఎస్టి ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు.అంగట్లో అగ్గువకు దొరుకుతున్నట్లు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఓ... తహసీల్దార్ జారీ చేసినట్టు సమాచారం. ఏజెన్సీలో ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలంటే కొన్ని నిబంధన లు ఉంటాయి. కానీ కాసులకు మరిగిఆ తహసీల్దార్ కు అవేమి పట్టనట్టు తెలుస్తోంది. అడిగినోళ్ళకళ్ళ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేసారు. రెవిన్యూ శాఖలో ఆ..తహశీల్దార్ ఇష్టారీతిన రాజ్యమేలుతున్నారు. కుల ధృవీకరణ పత్రాలు ఒక కులం వారికి వేరొక కులం ధృవీకరణ పత్రం జారీ చేసి వారి నుండి బాగానే దండు కుంటున్నాడు....నన్ను అడిగేవారేరి అంటూ..రెవిన్యూ శాఖనే తన ఇలాఖాగా మార్చుకుంటూ అక్రమ సంపాదనకు తెర లేపుతున్నాడు.ఇప్పటికే ఇటువంటి ఎన్నో అక్రమ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిఅక్రమాల లోగుట్టు ఆ జగమెరిగిన ఈశ్వరునికే ఎరుక...ఆ...రెవిన్యూ కార్యాలయంలో ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయుటకు వెనుకున్న జగన్నాటక సూత్రాదారి ఎవరు అనేది వార్త ప్రతినిధి సేకరించింది. మరిన్ని ఆధారాలతో కూడిన సమాచారంతో రేపటి సంచికలో మీకోసం...



## భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహో త్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహో త్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్య క్రమం లో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్క రూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొ న్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. మందులు అందుబాటులో ఉంచాలి..

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే.. చర్యలు తప్పవు.. కలెక్టర్ పమేలా సత్పతి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను మరింత వేగవంతం చేయాలని, దానితో పాటు ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రులలోని అన్ని విభాగాలు వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్, లేబర్ రూంతో పాటు ఆసుపత్రిలో ఉన్న పేషంట్ల పడకల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్యం గురించి, ఇతరత్ర సౌకర్యాల గురించి కలెక్టర్ పమేలా సత్పతి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో పలు ఆసుపత్రుల మెడికల్ ఆఫీసర్లతో వైద్యులకు ఆరగంటపాటు నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికి ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు విధిగా నిర్వహించాలని ఏ ఒక్కరిని మిస్ అవ్వకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని, అత్యధిక శాతం సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు శాస్త్రీయ పరమైన ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం గడువు కంటే ముందే ఆసుపత్రిలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతినెల ఆసుపత్రుల్లో ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీ నెలవారి రిపోర్టులను సిద్దంచేసి పంపాలని కలెక్టర్ ఆధేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది మానవీయ కోణంలో వ్యవహరించాలని వారికి చిరునవ్వుతో సేవలందించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా బిపి, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికి ప్రైవేట్ షాపుల్లో పేషంట్లు కొనుగోలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. మందులు ఉచితంగా పంపిణీ చేసే విషయంలో ప్రజల్లో చక్కటి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచిత మందులు తీసుకునేలా వారిని చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13సంవత్సరాలు నిండిన మహిళలు బాలికలు మహిళలందరికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బిపి, షుగర్, థైరయిడ్ వంటి మందులను ఎప్పటికప్పుడు అందించాలని ఆమె అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా సకాలంలో వారికి అందేవిధంగా చూడాలన్నారు. ఆసుపత్రిలో అర్ధమయ్యే విధంగా బోర్డులు ప్రదర్శించాలని సూచించారు. టిబి (క్షయ) వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలని ఆమె డాక్టర్లను ఆధేశించారు. ఉయాలను అందరికి కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా మహిళలకు కాల్షియం, ఐరన్, మల్టివిటమిన్, విటమిన్ సి మందులను విధిగా పంపిణీ చేయాలన్నారు. ఆసుపత్రిలో కావల్సిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తాము తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రైవేట్ అంబులెన్స్‌లు ఆసుపత్రికి దూరంగా నిలపాలని సిబ్బందిని ఆధేశించారు.

# నడిరోడ్డుపై "నవజాత శిశువు"..!


### – వదిలివెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

### – ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలుడి రక్షణ

**రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త :** జనగామ జిల్లాలో ఓ దారుణ ఘటన చోటుచేసుకుంది.... కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది... పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. వివరాల ప్రకారం... జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో సమీపంలోని స్థానికులు నిద్రలేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రులకోసం చుట్టుపక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామపెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టుపక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలుడి రక్షణ..:

నవజాత మగ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లిపోయిన ఘటన విషయమై గ్రామస్తులు చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098కు ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డిసిపియు), చైల్డ్ హెల్ప్‌లైన్, ఐసీడీఎస్. ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో శిశువుకు రక్షణ చర్యలు చేపట్టారు. నవజాత మగ శిశువు మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) రఘునాథపల్లికి తరలించగా, అక్కడ ప్రాథమిక వైద్యపరీక్షలు నిర్వహించారు. తక్షణమే మెరుగైన చికిత్స కొరకు మహిళా శిశు ఆరోగ్య కేంద్రం (ఎల్‌పీహెచ్), జనగామకు పోలీస్ డిపార్ట్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ సమక్షంలో పర్యవేక్షణలో బాలుడిని తరలించారు. ప్రస్తుతం శిశువు ఆరో గ్యంగా ఉన్నాడన్నారు. ఎంసిహెచ్ సూపరింటెండెంట్ డా.మధుసూదన్, డాక్టర్ ఉదయ్, పీడియాట్రిషన్ ఆధ్వర్యంలో శిశువుకు వైద్య పర్యవేక్షణలో జీఎ ఉంచబడి, అవసరమైన బేసిక్ స్క్రీనింగ్ టెస్టులు జరుగుతున్నాయని, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డి ఫ్లోరెన్స్, ఎంసిహెచ్ సూపరిండెంట్ మధుసూదన్, రఘునాథపల్లి సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డిసిపిఓ) రవికాంత్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, డిసిపియు సిహెచ్ఎల్ సిబ్బంది, ప్రణయ్, లావణ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరస్వతి, ఖిలాషాపూర్ అంగన్వాడే టీచర్లు రేణుక, రుచేంద్ర, ఆశా వర్కర్లు శాంత పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డీ. ఫ్లోరెన్స్ మాట్లాడుతూ పిల్లలను చట్ట వి రుద్ధంగా వదలడం లేదా చట్టబద్ధతరంగా దత్తత ఇవ్వడం, తీసుకోవడం జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం-2015 ప్రకారం నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఇలాంటి చర్యలకు గరిష్టంగా 3సంవత్సరాల జైలుశిక్ష, రూ.1లక్ష జరిమానా విధించవచ్చునని తెలిపారు. చట్టబద్ధమైన దత్తత కోసం ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, మరిన్ని వివరాల కోసం బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఐసీడీఏస్ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం లేదా జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించగలరని తెలిపారు.



# పాండవుల గుట్ట హత్య కేసులో ఆరుగురి అరెస్ట్

**నిందితుల రిమాండ్**
**తరలించిన పోలీసులు**
**అనుమానిస్తూ ఇబ్బంది**
**పెడుతున్నాడని హత్య**
**చేయించిన రెండో భార్య**
**వివరాలు వెల్లడించిన**
**భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు**
**వివాహేతర సంబంధాలే**
**హత్యకు కారణం**



*రేగొండ,జూలై16 ప్రభాతవార్త :* ఈ మధ్యకాలంలో వివాహేతర సంబంధాలే హత్యకు దారి తీస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. అదే తరహాలో మొదటి భార్యని వదిలిపెట్టి భర్త చనిపోయిన మరో మహిళతో సహజీవనం కొనసాగిస్తుండగా ఆమె మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని మొదటి భర్త కుమారునితో రెండవ భర్తను హత్య చేయించింది. ఈ హత్య సంఘటన నాలుగు రోజుల క్రితం మండలంలోని పాండవుల గుట్టల వద్ద జరిగింది. కాగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు హత్య వివరాలను వెల్లడించారు. మండలంలోని తిరుమల గిరి గ్రామ శివారు బుగులోని గుట్టల వద్ద ఈ నెల 10 న కొంపల్లి గ్రామానికి చెందిన రవి హత్య కేసులో నిందితులైన ఆరుగురిని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు డిఎస్పీ సంపత్ రావు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొంపల్లి గ్రామానికి చెందిన రేణుక అనే మహిళ తో రవి అక్రమ సంబంధం ఏర్పర్చుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. మొదటి భార్యకు ఇద్దరు కుమారులు ఉండగా రేగొండ మండలంలోని జూబిల్ నగర్ గ్రామంలో నివసిస్తుంది. కాగా కొంత కాలంగా రేణుకను మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో రవి తరచూ వేధిస్తుండేవాడని తెలిపారు. మానసికంగా, శారీరకంగా హింసించడం చేస్తు ఉండే వాడని ఈ విషయం పై పలు మార్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినప్పటికి రవి ప్రవర్తన లో మార్పు రాకపోవడంతో రేణుక ఆమె మొదటి భర్త కొడుకు శ్రీకర్, కొంపల్లి గ్రామస్తుడు శ్రీపాల్ ముగ్గురు కలిసి రవిని హత్య చేయాలనీ పథకం పన్నారు. ఈ పథకంలో భాగంగా శ్రీకర్ రేగొండ మండలం దమ్మన్నపేటకు చెందిన బొమ్మ కంటే ఉదయ్ చందన్ ను సంప్రదించి రవిని హత్య చేయడానికి సహాయం కోరాడు. ఉదయ్ చందర్ తన బంధువులైన దమ్మన్నపేట గ్రామానికి చెందిన సందీప్, నరేష్ లను సంప్రదించి 1,50,000 ఒప్పందం కుదుర్చుకున్నారు. కొంపెల్లి గ్రామానికి చెందిన జెన్కోలో సెక్యూరిటీ గార్డు చేసే శ్రీపాల్ ఈ ఒప్పందంలో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. మొదట రూ.25 వేలు నగదు, రూ.14000, రూ.3000, రూ.10000 గూగుల్ పే ద్వారా ఉదయకు అందించినట్లు పేర్కొన్నారు. రవిని హత్య చేసేందుకు హన్మకొండలో సురేష్ కు చెందిన మారుతి సుజుకి డిజైర్ కారు అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. తిరుమలగిరి గ్రామా శివారులోని పాండవుల గుట్టల్లో రవిని హత్య చేసేందుకు పాతపల్లి శ్రీకర్, బొమ్మకంటి ఉదయ్, పసుల సందీప్, ములుగురి నరేష్, కాయిత శ్రీపాల్, పాతపల్లి రేణుకలు పథకం ప్రకారం రవిని కారులో ఎక్కించుకొని నీ మొదటి భార్య కొడుక్కి ఉద్యోగం ఇప్పిస్తామనీ నమ్మించి కొంపల్లి శివారులోని వైన్ షాప్ వద్ద మద్యం సేవించి నిందితులు తాగినట్టు నటిస్తూ అర్ధరాత్రి తిరుమల గిరి బుగులోని గుట్టల వద్ద రవిని తాడుతో ఊరి వేసి ఊపిరాడాకుండ చేసి హత్య చేశారు. శవాన్ని చెట్ల పొదల్లో విసిరేసి రవి జేబులో ఇరవై వేల రూపాయలు తీసుకోని హత్యకు ఉపయోగించిన తాడు గద్దెల వద్ద పడేసి వెళ్లారని తెలిపారు. రవి హత్య అనంతరం మొదటి భార్య బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. నిందితులు హన్మకొండ లో తలదాచుకున్నారనీ బుధవారం రేగొండ ఎస్సై సందీప్ కుమార్ సిబ్బంది తో కలిసి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో అనుమానాస్పదంగా కనబడడంతో అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. శ్రీకర్ సెల్ ఫోన్లోని ఫొటోలు ఆధారాలు స్వాధీనం చేసుకొని శ్రీకర్ వాగ్మూలం ఆధారంగా హత్య జరిగిన స్థలం నుండి తాడు వివరాలు సేకరించమని వివరించారు. ఈ సమావేశంలో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్, రెండవ ఎస్సై మహమ్మద్ షా ఖాన్, ట్రైనీ ఎస్ఐ దివ్య, పోలీస్ సిబ్బంది లింగమూర్తి గౌడ్, సట్ల ప్రవీణ్ కుమార్, మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా భరత్‌చందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**-రోగులకు పండ్లు పంపిణీ చేసిన**
**ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రమోషన్ షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలి

*గార్ల,జూలై16,ప్రభాతవార్త:*




రాష్ట్రంలో ఖాళీగా ఉన్న హైస్కూల్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ప్రమోషన్ షెడ్యూల్ విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టిఎస్‌యుటిఎఫ్ గార్ల మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బాల,బాలికల ఉన్నత పాఠశాలలు, పుల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పోచారం ఉన్నత పాఠశాల, కేజీబివి, ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రునాయక్, సుందర్, షరీఫ్, దేవెందర్‌రెడ్డి, డేవిడ్, మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం




*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :* కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన కార్యక్రమంలో భాగంగా, వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (కేయూ సెట్) యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా 250మంది విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, డేటాసైన్స్ అంశాలలో కేంద్రీకృత శిక్షణను అందించనున్నారు. ఈ శిక్షణవల్ల విద్యార్థులలో ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన నైపుణ్యాలు పెంపొందించబడతాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయడమే ఈ ఒప్పంద లక్ష్యం. ఈ ఒప్పందంపై సంతకాలు కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ టి. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రామచంద్రం, కేయూసెట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ సమక్షంలో జరిగాయి. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించిన మేనేజర్ భరత్ మేరుగు సీనియర్ అసోసియేట్ సౌమ్య మైరెడ్డి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మహేందర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

*గార్ల,జూలై16,ప్రభాతవార్త:*



మండలంలోని సీతంపేటలో ఆటోడ్రైవర్ తాటి వెంకటేష్ ఇటీవల అనారోగ్యం తో మరణించాడు. విషయం తెలుసుకున్న వెంకటేష్ వ దొ వ త ర గ తి-2007 బ్యాచ్‌కు చెందిన తొటి స్నేహితులు అందరు కలసి కొంత నగదును సేకరించి స్కూల్ కరస్పాండెంట్ సరోజిని చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుడు నరేందర్, తొటి స్నేహితులు వీరన్న, రాజశేఖర్, రమేష్, హరికిషన్, బావ్‌సింగ్, రఘు, రమేష్, నరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో 23న బహిరంగ వేలంపాట

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై16,ప్రభాతవార్త:* వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్‌గార్ల ఆదేశాల మేరకు ఈ నెల 23న ఉదయం 10గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనే వారు వాహన ధరలో 50శాతం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ మహబూబాబాద్ పేరు మీద డిడి తీయాలన్నారు. వేలంలో ఉంచబడిన వాహనాలు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌తో పాటు కురవి, డోర్నకల్, గార్ల పోలీస్ స్టేషన్‌లలో కూడా ఉన్నాయన్నారు. వాహనాలను ముందుగా చూసుకొని వేలంపాటలో పాల్గొనాలని, వేలంపాటలో వాహనం తీసుకొని యెడల వారు తీసిన డిడి జప్తు చేయడం జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొని వారికి వాహనం రాకపోతే వారు కట్టిన డిడి వారికి ఇవ్వబడునన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు ఈ నెల 17నుండి 22వరకు ధరఖాస్తులు తీసుకోబడునన్నారు. వేలంపాటలో వాహనం తీసుకున్నవారు అదేరోజు మొత్తం డబ్బులను జిఎస్టిలతో కలిపి చెల్లించాలన్నారు.

కాటారం వార్త

## 31న దుకాణాల నిర్వహణకు బహిరంగ వేలం

కాళేశ్వరం, జూలై 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానంలో షాపులు నిర్వహించడం కొరకు గాను ఈ నెల 31న బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కాళేశ్వరముక్తీశ్వర ఆలయ సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబందించిన వివరాల మేరకు.. షాప్ నెంబర్ 3లో బొమ్మలు గాజుల అమ్ముకునే హక్కుకు గాను డిపాజిట్ రూ.2,00,000, టెంకాయలు పూజ సామాగ్రి అమ్ముకునే హక్కుకు గాను రూ.4,00,000, స్వీట్ హౌస్ అమ్ముకునే హక్కుకు గాను రూ.1,00,000, పూలు దండలు అమ్ముకునే హక్కుకు గాను రూ.3,00,000, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కుకు గాను రూ.2,00,000, అమ్మవార్ల చీరలు ప్రోగు చేసుకునే హక్కుకు గాను రూ.1,00,000, పాదారక్ష లగేజీ బ్యాగులకు గాను రూ.50,000, సులబ్ కాంప్లెక్స్ రూ.30,000, ఫొటోలు చరిత్ర పుస్తకాలు రూ.1,00,000, భక్తుల ఫొటోలు తీసుకునే హక్కుకు సంబందించిన షాప్ లకు 31న కాళేశ్వరముక్తీశ్వర దేవస్థానం కార్యాలయం వద్ద టెండర్ సీల్డ్ బహిరంగ వేలంపాట మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించబ డుతుందని ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## నిమ్మగూడెం గ్రామంలో పేరుకుపోయిన పారిశుద్ధం

**అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**

**మహాముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్**

మహాముత్తారం, జూలై 16, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో పేరుకపోయిన చెత్తను రోడ్డుపైన వేసి దానిని తొలగించకుండా ఉండడంవల్ల సీసీ రోడ్డుపై నడవాలంటే ముక్కు మూసుకుని నడవాల్సిన పరిస్థితి నెలకొంది. తద్వారా చుట్టుపక్క నివాసం ఉంటున్న ఇళ్లలోకి ఈగలు, దోమలు చేరి అనేక రోగాలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై గ్రామ అధికారికి తెలియపరిస్తే గ్రామపంచాయతీలో నిధులు లేక ట్రాక్టర్ల తాళాలు ఎంపీడీవో ఆఫీసులో ఉండడం వలన చెత్త డంపింగ్ చేయలేదని తెలియపరచడం జరిగిందని నిమ్మగూడెం ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్ కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, జూలై 16, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామపంచాయతీ కిష్టాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బంధం సమ్మయ్య సతీమణి పది రోజుల క్రితం అకస్మాత్తుగా అకాల మరణం చెందగా బుధవారం దినకర్మ కార్యక్రమం జరుపుతున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఒక బియ్యం బస్తా, కొంత ఆర్థిక సహాయంను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓలపు శంకర్ పటేల్ అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప సర్పచ్ వావిలాల సమ్మయ్య, వార్డు సభ్యులు గొర్ల రమేష్, మండల జనరల్ సెక్రెటరీ మోత్కూరి రవి, గ్రామ ఉపాధ్యక్షులు పింగళి మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓలపు రాజమల్లు, సిడం సమ్మయ్య, సిడం రాజు, మెడ రవి, సీడం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటాలి

**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**

మల్హర్ రావు, జూలై 16, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జున రావు కొయ్యూరు ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ మొక్కలు నాటి మాట్లాడుతూ అటవీ విస్తీర్ణం పెంపుదలకు కృషి చేస్తూ ప్రజలందరూ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావితరాల భవిష్యత్తుకు తోడ్పడాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నియామకం

మహాముత్తారం, జూలై 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లామహాముత్తారం మండల కేంద్రంలోని నిమ్మగూడెం, కేశపూర్ గ్రామాలను కలిపి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు మారపాక లచ్చయ్య ఆధ్వర్యంలోఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాముత్తారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్జిల్లెల్ల నాగరాజు మాదిగ, కోఇంచార్జ్ ఆయిల సమ్మయ్య మాదిగ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెస్ పి మహాముత్తారం మండల అధ్యక్షులు పుల్యాల రాజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా పుల్యాల సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పుల్యాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పుల్యాల సంపత్ మాదిగ, కార్యదర్శిగా నీలాల దుర్గయ్య మాదిగ, ప్రచార కార్యదర్శిగా .పుల్యాల అశోకులను నియమించినట్లు తెలిపారు. కార్యవర్గ సభ్యులు పుల్యాల విజేందర్,పుల్యాల రామస్వామి,పుల్యాల బానయ్య,పుల్యాల నాగరాజు,పుల్యాల అంజి,ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యువత మత్తుకు బానిస కావద్దు

**మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు**

మహాదేవపూర్, జూలై 16, ప్రభాతవార్త



మహాదేవపూర్ యువత మత్తు పదార్థాలైనటువంటి గంజాయి, డ్రగ్స్ కు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు అన్నారు. సమాజ నిర్మూలనకు కృషి చేసే విధంగా యువత నడుచుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలు సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని మండలంలోని లోని 8 మంది గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో హరితహారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలమేరకు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాటారం కేంద్రంగా విద్యుత్ డివిజన్ ఏర్పడటం హర్షణీయం

**మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,**

**కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

కాటారం, జూలై 16, ప్రభాతవార్త




కాటారం కేంద్రంగా విద్యుత్ డివిజన్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని యూత్ కాంగ్రెస్ మంథని నియోజక వర్గ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ మాట్లాడుతూ.. కాటారం కేంద్రంగా విద్యుత్ డివిజన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదములు తెలుపుతూ, విద్యుత్ డివిజన్ ఏర్పాటు మంచి పరిణామం అని, డివిజన్ కేంద్రం వలన రైతులకు, వినియోగదారులకు, వ్యాపారస్తులకు విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కారం అయ్యేందుకు వీలుంటుందని, అలాగే విద్యుత్ శాఖ పరంగా ఉద్యోగులు పెరిగే అవకాశం ఉంటుందని దీనివల్ల వినియోదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయవచ్చును అని అన్నారు.

## ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా కడార్ల శంకర్ పటేల్**

మహాదేవపూర్, జూలై 16, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫెర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కటకం అశోక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కడార్ల శంకర్, ఉపాధ్యక్షులుగా సామ బాలనాగేందర్, ప్రధాన కార్యదర్శిగా బాసాని కృష్ణమూర్తి, కోశాధికారిగా ఆకుతోట రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు కటకం అశోక్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే మన సంక్షేమంగా మహాదేవపూర్, పలిమెల డీలర్లు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సిడ్స్. పర్టిలైజర్స్ నాణ్యమైనవి అందచేయాలనీ అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు డీలర్లు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కడార్ల శంకర్ మాట్లాడుతూ..ఎన్నికకు సహకరించిన రెండు మండలాల డీలర్లకు జిల్లా అధ్యక్షులు కటకం అశోక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులకు, మండల అధ్యక్షులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో మహాదేవపూర్, పలిమెల మండలాల డీలర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యం

## జాతీయ గణాంక అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభ స్వామి

*జూలై 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: పర్యావరణ పరిరక్షణకు, మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యం అని జాతీయ గణాంక కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ పద్మనాభ స్వామి అన్నారు. జాతీయ గణాంక కార్యా లయం 75 వ వార్షికోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వము యొక్క జాతీయ గణాంక కార్యాలయము అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభ స్వామి వరంగల్ తమ సిబ్బంది తో కలిసి ఈరోజు హనుమకొండలో లష్కర్ బజార్ యందు ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ప్రాంగణములో రావి, నేరేడు, వేప వంటి నీడనిచ్చే చెట్ల కోసము, వాటి మొక్కలను నాటి, వారి సామాజిక బాధ్యతను చాటుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ, అనంత జీవుల



మొనగడకు చెట్లు ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు భిక్రమ్ సింగ్, శ్రవణ్ మొదలగు అధికారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు జ్ఞాపికగా గోడ గడియారమును బహుకరించారు.

# వరంగల్ మహానగరాన్ని ఒకే జిల్లాగా మార్చండి

## రెండు జిల్లాలను కలిపి వరంగల్ జిల్లాగా మార్చండిమహానగర ప్రజా సంఘాల, మేధావుల విజ్ఞప్తి

*జులై 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

చారిత్రక నగరంగా ఉన్న వరంగల్ ను హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా విభజించి వరంగల్ మహానగరంతో పాటు, హనుమకొండ, వరంగల్ జిల్లాల అభివృద్ధిని కుంగ దీసారని రెండు జిల్లాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లాగా మార్చాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. రెండు జిల్లాల ప్రజా సంఘాలు, మేధావులు బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వరంగల్ నగరం అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ మహానగరం లాగా ఎదిగి అతిపెద్ద అభివృద్ధి కేంద్రంగా ఏర్పడి అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు బుద్ధి జీవులు ఆశించారని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో వరంగల్ కేంద్రంగా ఉద్యమకారులు, వ్యాపారస్తులు పారిశ్రామిక వేత్తలు, యువత ఆశలు పెంచుకున్నారు, కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కల్వకుంట్ల పాలనలో వరంగల్ ను ఆరు జిల్లాలుగా ముక్కలు చెక్కలుగా చేసి చారిత్రక నేపథ్యాన్ని, భౌగోళిక ఐక్యతను, అభివృద్ధి క్రమాన్ని, రాజకీయ చైతన్యాన్ని సాంస్కృతిక గంభీరత్వాన్ని ధ్వంసం చేశారని, ఆశాస్త్రీయ చర్యకు పాల్పడి రెండు ముక్కలుగా విభజించి ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేసారని అన్నారు. వరంగల్ నగరాన్ని ముక్కలు చేయకూడదని 2017 సంవత్సరంలో ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థులు ర్యాలీలు నిర్వహించినప్పటికీ ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అహంకారంతో లెక్కచేయ లేదని అన్నారు. ప్రజా వ్యతిరేకమైన ఈ చర్యను ఆనాటి ప్రజా ప్రతినిధులు కూడా ప్రశ్నించ లేకపోయారని, వరంగల్ ఉనికిని, అభివృద్ధిని అణిచి వేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకత్వాన్ని నిర్వీర్యం చేసే రాజకీయ కుట్రతో ఈ జిల్లాను విధ్వంసం చేయడం జరిగిందన్నారు. జిల్లాను ఆరు జిల్లాలుగా ఏర్పాటు చేయడం వల్ల గత కాలము నుండి వారసత్వంగా వస్తున్న వృత్తులు, పరిశ్రమలు ధ్వంసం చేయబడ్డాయని అజమ్ జాహి మిల్లు భూములను అమ్మకానికి పెట్టారని, తోళ్ళ పరిశ్రమ మూసివేసినారని, బీడీ పరిశ్రమ అంతరించిపోయిందని, కాకతీయ టెక్స్ టైల్ పార్క్ నామమాత్రంగా మిగిలిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరి



సుధాకర్ మాట్లాడుతూ సకల అభివృద్ధి రంగాలను సమ ఉజ్జిగా అభివృద్ధి జరిగినప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ ను కాలగర్భంలో కలిసిపారని, కాకతీయ యూనివర్సిటీ, ఎల్బీ కళాశాల, సికెఎం లాంటి విద్యా కేంద్రాలు నిరక్ష్యానికి గురి అయ్యాయనని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న వరంగల్ ప్రజలకు మిగిలింది ఏంటో ఈ ప్రాంత పాలకులు ఆలోచించాలని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పెద్ద మనసుతో అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయే దిశలో రెండు జిల్లాలను కలిపి ఒకే జిల్లా చేసే పోరాటంలో కలిసిరావాలని అన్నారు. వరంగల్ మహా నగరాన్ని ఒకే జిల్లాగా చేసి కోయంబత్తూర్, నాగపూర్ పూణే, విశాఖపట్నం లాగా హైదరాబాదు నగరానికి సమాంతరంగా ఎదిగే విధంగా చేయకుంటే ఈ ప్రాంతం నిరుద్యోగులతో ఎడారిగా మారే ప్రమాదమున్నదని అన్నారు. గత పది సంవత్సరాలలో మొత్తం ఉమ్మడి జిల్లాలో ఎలాంటి పెట్టుబడులు రాక నిరక్ష్యానికి గురై ఉపాధి, ఉద్యోగ, ఆదాయ వృద్ధిలో రాష్ట్రంలో కరీంనగర్, ఖమ్మం సిద్దిపేట పట్టణాల కంటే వరంగల్ నగరం వెనుకబడి పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి మాట్లాడుతూ 33 జిల్లాల అభివృద్ధిని సూచిలో 25 నుండి 33 స్థానాల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాను నిరక్ష ్యం చేయడం వల్లనే గత పాలకులను శాసనసభ ఎన్నికలలో ఓడించడం జరిగిందని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు సమిష్టిగా కృషిచేసి వరంగల్ మహానగరాన్ని ఒకే జిల్లాగా మార్చి ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారుఈ పాత్రికేయ సమావేశంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ నరేందర్ , ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హనుమకొండ రెడ్ క్రాస్ నాయకులు బొమ్మినేని బాపిరెడ్డి, జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బట్టి శ్యామ్ యాదవ్, రిటైర్డ్ అధ్యాపకులు వీరమల్ల బాబురావు, జి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురాలి



*హసన్ పర్తి, జులై 16, ప్రభాతవార్త.*

వర్ధన్నపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి ,మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు హసన్ పర్తి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ అధ్యక్షతన మండలంలోని మడిపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజని కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష ్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించాడు .కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినతరువాత ఎ‌ఒక్క మాటను నిజం చేయలేదని, ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోలుపోయిందని తెలిపాడు. మడిపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను జెడ్ పి టి సి, ఎంపీటీసీ లుగా సర్పంచులుగా గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశాడు. ఈ కార్యక్రమంలొ స్థానిక సంస్థల ఎన్నికల మండల ఇంచార్జ్ కందుకూరి చంద్రమోహన్ , ఆటేకం రవీందర్ గౌడ్, బొల్లవేణి రాజు ,గ్రామ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బుర్ర రంజిత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఇంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంకట ఎల్లయ్య, చందర్, అనిల్, నవీన్, నరేష్, బాలరాజు, యూత్ నాయకులు బుర్ర మహేష్ గౌడ్, చిర్ర ప్రకాష్, సాయి, రంజిత్, సురేష్, రాజు, రామ్ కుమార్, ఆసిఫ్, శ్రవణ్, నితీష్, సునీల్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.




# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## హనుమకొండ సి ఐ మచ్చ శివకుమార్

*జులై 16 ప్రభాతవార్త హన్మకొండ టౌన్*



బుధవారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ ఉన్న చిరు వ్యాపారస్తులతో హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సీఐ మచ్చ శివకుమార్ పబ్లిక్ గార్డెన్ సమీపంలో ఉదయం సాయంత్రం వేళలో రద్దీ ఉన్న సమయంలో ఎక్కువగా బైకు దొంగతనాలు నమోదు అవుతుండడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ సిసి కెమెరాలు పెట్టడం వలన అనేక నేరాలను కట్టిడి చేయవచ్చు అని తెలిపినారు. ఈ సమావేశంలో ఎస్సై సదానందం, ఏఎస్ఐ రఘునారెడ్డి బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కె డి సీ హనుమకొండ గ్రంథాలయానికి తెలుగు భాషా గ్రంథాల బహుకరణ

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూలై 16:*



స్థానిక కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గ్రంథాలయానికి, కళాశాలలో పనిచేసి పదవీ విరమణ చేసిన తెలుగు అధ్యాపకులు శ్రీ నర్సింహారావు దాదాపు 100 అమూల్యమైన తెలుగు భాషా గ్రంథాలను విద్యార్థులు మరియు అధ్యాపకుల వినియోగార్థం కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జి, శ్రీనివాస్ గ్రంథాలయాధికారి డా॥ ఎన్. భరత్ మరియు ఇతర అధ్యాపకులు నర్సింహారావును మరియు వారి దాతుత్వాన్ని హృదయ పూర్వకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పైండ్ల రాజయ్య కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

*.శాయంపేట, జులై 16,(ప్రభాతవార్త)*

శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పైండ్ల రాజయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రాజయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారెపెల్లి మోహన్, దైనంపెల్లి కరుణ్ బాబు, సవాసి రమేష్ , ఇమ్మడిశెట్టి సదానందం, పైండ్ల శంకర్, పైండ్ల శ్రీనివాస్,అమ్మ అశోక్, పైండ్ల భానుచందర్, కోగిల తిరుపతి,కోగిల రవికిరణ్, కోగిల రవీందర్ పాల్గొన్నారు.



# రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వ్యవసాయ,ఉద్యాన శాఖలతో ఆయిల్ ఫాం సాగుపై సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు రైతులకు లాభదాయకమని వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్త కృషి తో 2025 26 సంవత్సర సాగు లక్ష్యాలను పూర్తి చేయాలనీ తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారులకు సాగు లక్ష్యాలను నిర్దేశించి, పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ ఫాం పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఫాం ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు.జిల్లాలో మండలాల వారిగా ఏఇఓ క్లస్టర్ వారిగా 5 ఎకరాలు పైబడిన రైతుల వివరాలను, బోరు సౌకర్యం కలిగిన రైతులను గుర్తించి ప్రతి ఒక్కరిని ఆయిల్



ఫాం సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 5000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయాలని, నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్,వ్యవసాయ ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో సత్ఫలితాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని స్నేహ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రం లో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యం లో నానో యూరియా ప్లస్, నానో డీఏపీ పై ( డ్రోన్ తో పిచికారి చేసే )అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటి సారిగా




యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, ఇఫ్కో డిఎం విశాల్ షిండే, స్నేహ ఎఫ్ పి ఓ సి ఈ ఓ చాంద్ పాషా, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు అశోక్, పోరికా ప్రమేలా, కవిత, ఎం పి డి ఓ హనుమంత్ రావు, , టిజివిబి బ్యాంక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారులు నల్లెల్లా శ్రీధర్, పరమేశ్వర్, ఏ ఈ ఓ రామ్‌చంద్రాపూర్ కావ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం అన్నదాతల తిప్పలు

సహకార సంఘం వద్ద రైతులు బారులు...
మండల వ్యాప్తంగా ఒకే సహకార సంఘమేనా అని రైతుల ప్రశ్న...?
రైతుల గోడుపట్టని సహకార సంఘం...
ఎర్రని ఎండలో రైతుల గోసచూడ తరమా...?
అనధికారికంగా 5 వేల ఎకరాల మొక్కజొన్న సాగు అని వినికిడి...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ఎర్రని ఎండలో అన్నదాతలకు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు.తాడ్వాయి మండల కేంద్రంలో ఉన్న సహకార సంఘం కేంద్రం ఒక్కటే అందుబాటులో ఉండడంతో మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రానికి దూరంగా ఉన్నటి వంటి గ్రామాల రైతులు వాహనాలతో ఎరువుల కోసం వస్తున్నారు. సమీప గ్రామాల రైతులు ఎరువుల కోసం రావడంతో సహకార సంఘం వద్ద మేడారం చిన్న జాతరను తలపించె విధంగా రైతులు గుమిగూడారు. నార్లాపురం, లింగాల, కాటాపురం ప్రాంతాలలో సహకార సంఘం తరఫున ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయలేదని సమాచారం. అక్కడ ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితె రైతులకు ఇబ్బందులు ఉండేవి కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు వినికిడి.సహకార సంఘం అధికారులు రైతుల సమస్యలను గుర్తించి, మండల వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో ఎరువుల విక్రయకేంద్రాలు ఏర్పాటుచేయలని కోరుతున్నారు. జిల్లాలో ఎరువుల కొరత ఏర్పడుతుందని సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం జరగడంతో మండల కేంద్రంలోని రైతులు, దూర ప్రాంతాలకు చెందిన రైతులు ఒకేసారి తాడ్వాయి మండల కేంద్రంలోని సహకార సంఘం దగ్గర కిక్కరిసినట్టు అధికారులు చెబుతున్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్న విషయంపై ప్రభాతవర్త ప్రతినిధి చరవాణిలో జిల్లా సహకార సంఘం అధికారిని వివరణ కోరగా యూరియా కొనుగోలు కోసం రైతులు అధిక సంఖ్యలో వచ్చిన మాట వాస్తవమేనని,తాడ్వాయి మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న సాగు చేపట్టినట్టు సమాచారం ఉందని,వచ్చిన రైతులందరికీ యూరియా అందజేశామని, రెండు మూడు రోజులలో మిగతా సెంటర్లలో కూడా ఎరువుల విక్రయ కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు.




# ములుగు వార్త

## జిల్లాలో యూరియా కొరత లేదు

### సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయశాఖ అధికారి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రైతు సోదరులకు ములుగు జిల్లాలో యూరియా అందుబాటులో లేదు అని జరుగుతున్న ప్రచారాలు ఆవాస్తమని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది ములుగు జిల్లాలో యూరియా అందుబాటులో లేదని వాట్సప్ గ్రూపులలో వదంతులు క్రియేట్ చేస్తున్నారని, అటువంటిది ఏమి లేదని, ప్రస్తుతం ములుగు జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తెలిపారు.యూరియా కావాల్సినటువంటి రైతు సోదరులు తమ సమీప పిఏసిఎస్ సెంటర్ కి, లేదా ఆగ్రోస్ సెంటర్ గాని వెళ్లి యూరియా కొనుగోలు చేయవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.



## నూతన కళాశాలలో మౌలిక వసతులకు మోక్షమెన్నడో..?

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాతవార్త** వెంకటాపురం మండల కేంద్రంలో నూతన కళాశాలలో మోలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు.వెంకటాపురం మండల కేంద్రంలో కళాశాల విద్యార్థులకు నూతన బిల్డింగ్ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా అనంతరం తహశీల్దార్ కి వినతి పత్రం అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలు నిర్వహించ బట్టి దాదాపు నెల రోజులుగా కావస్తున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా గత 5,6 సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్ల దాకా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు మార్గం ఆగిపోతున్నాయని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ కళాశాలలో ఫీజు కడితే సర్టిఫికెట్లు ఇస్తారని విద్యార్థులను భయాందోళన గురిచేస్తున్నారన్నారు. దాంతోపాటు వెంకటాపురం మండల కేంద్రంలో సుమారుగా కళాశాలలో 250 మంది విద్యార్థులు దాకా విద్యను అభ్యసిస్తున్నారన్నారు.కానీ బిల్డింగ్స్ సౌకర్యం లేక విద్యార్థులు చదువులు మార్గమధ్యలోనే ఆగిపోయే పరిస్థితి నెలకొందని ఆందోళన చెందారు. అధికారులు నూతన బిల్లింగ్ నిర్మాణానికి స్పందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, మరుగుదొడ్ల సౌకర్యం,ఫర్నిచర్, ఫ్యాన్లు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కొరుస వంశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘన సన్మానం

ఎస్సీ వర్గీకరణ సాధనలో కేసుల ఉపసంహరణకు హామీ!!

మాదిగ హక్కుల దండోరా - ఎమ్మార్పీఎస్ సంయుక్తంగా మంత్రికి సన్మాన సభ

**చిట్యాల రూరల్, జూలై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్‌చార్జిగా సేవలు అందిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బుధవారం ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో సుప్రభాత్ హోటల్, హైదరాబాద్‌లో ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మంత్రికి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలపై నమోదైన కేసులను త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల కేసుల మాదిరిగా ఉపసంహరింప జేయించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాను అని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ, నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, నాయకులు ఎర్రోళ్ల భూపాల్, అందుగుల ఆనంద్, మంగి మహేష్, భుషపాక శాంతి కుమార్, ఊదరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంలో కనిపించని పశు వైద్యశాల అధికారుల పేర్లు

మందులు లేవని చిట్టీలు ప్రైవేటు మెడికల్ షాప్ కిరాస్తున్న వైనం



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 16** కేతేపల్లి మండల పరిధిలోని పశు వైద్యక అధికారి సమయపాలన పాటించడ లేదని, సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులో గత మూడు సంవత్స రాలుగా అధికారుల పేర్లు కనిపించడం లేదు, పశువులకు వర్షాకాలంలో జరాలు వస్తుండడంతో డాక్టర్కు ఫోన్ చేద్దామంటే నెంబర్ లేక ఇబ్బంది పడుతున్న కేతేపల్లి ప్రజలు, పశువులకు రోగాలు వచ్చాయని హాస్పిటల్ వస్తే మందులు లేవని డాక్టర్ చిట్టి రాసి బయటకి పంపిస్తు న్నాడు, ఇంటికొచ్చి పశువులకు వైద్యం చేసిన తర్వాత



కూడా డబ్బులు వసూలు చేస్తున్నాడు, హాస్పటల్లో మందులు ఉన్నా కూడా లేవని ప్రైవేట్ మందులు రాస్తున్నాడు, నోటీసు బోర్డులో అధికారుల పేర్లు లేవని వార్త రిపోర్టర్ ప్రశ్నించగా నోటీస్ బోర్డ్ లో అధికారుల పేర్లుమేము రాయము మాకేం సంబంధం మేము ఎందుకు రాస్తాము అని మాకేం సంబంధం అని దురుసుగా ప్రవర్తించినాడు, మీరు ఇష్టం వచ్చినట్లు రాసుకోండి మీరు ఏం చేసుకుంటారో చేసుకోండని అని సమాధానం ఇచ్చినాడు, పశు వైద్యాధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటీస్ బోర్డులో అధికారుల పేర్లు రాయాలని సమయపాలన పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మంచి ఆలోచనలతో ముందడుగు వేయాలి

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై16**

ప్రముఖ మెజీషియన్ జి రామకృష్ణ మంచి ఆలోచనలు, ఆసక్తి, ఏకాగ్రతతో విద్యార్థులు ముందు కు వెళితే విజయాలు వరిస్తాయని ప్రముఖ మెజీషియన్, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్పీకర్ జి. రామకృష్ణ చెప్పారు. నకిరేకల్ లోని లయన్స్ సెంటీనియల్ క్లబ్ ఆధ్వర్యంలో శాస్త్ర పాఠశాల, న్యూ విజన్ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మెమరీ పవర్ పై నిర్వహ్నించిన అవగాహన తరగతుల్లో మాట్లాడారు. తాము ఎందుకు చదవలేమని, తమకు ఎందుకు రాదని విద్యార్థులు తమకు తాము ప్రశ్నించుకొని, వాటిని సాధించి తీరాలన్న పట్టుదలతో కృషి చేయడం వల్ల సక్సెస్ అవుతారని చెప్పారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో చెప్పిన పాఠాన్ని 24 గంటల లోపు ఒకసారి రివిజన్ చేసుకుంటే ఆ పాఠ్యాంశంలోని అంశాలు గుర్తుండిపోతాయని, ఇది పరీక్షల్లోఉపయోగపడుతుందని రామకృష్ణ వివరించారు,ఒక సినిమాకు వెళ్తే అందులోని అంశాలన్నీ తర్వాత గుర్తుంటాయి, కానీ పాఠం గుర్తుండటం లేదన్న సమస్య చాలా మంది విద్యార్థుల్లో ఉంటుంది. సినిమాను ఏకాగ్రతతో చూడటం వల్ల అందులోని అంశాలు గుర్తుంటాయి. పాఠ్యాంశాల బోధనను మనం ఏకాగ్రత దృష్టితో వీక్షి ంచి వినడం వల్ల పాఠ్యాంశాలు కూడా గుర్తుండిపోతాయని



చెప్పారు, లయన్స్ క్లబ్ పూర్వ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ మాట్లాడుతూ మెమరీ పవర్, జ్ఞాపకశక్తిపై మెజీషియన్ రామకృష్ణ వందలాది పాఠశాలలో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని ఈయన సూచనల వల్ల విద్యార్థులు ఎందరో చదువుల్లో ముందుకెళ్తున్నారని చెప్పారు. రామకృష్ణ సేవలను ఈ ప్రాంత విద్యార్థులువినియోగించుకోవాలని అశోక్ కోరారు అధ్యక్షుడు లయన్ కందాల ప్రేమ్ నాథ్ రెడ్డి, చాటర్ ప్రెసిడెంట్ లయన్ యానాల రజనీకాంత్ రెడ్డి, లయన్ కందాల వెంకటరెడ్డి, లయన్ బూత్కూరి వెంకట్ రెడ్డి, యానాల రామ్ రెడ్డి మరియు లైన్ మిత్రులు. శాస్త్ర స్కూల్ ప్రిన్సిపాల్, న్యూ విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

## మాతంగి యాదయ్య మృతికి మాజీ జెడ్పిటిసిల ఘన నివాళులు

*కట్టంగూర్, జులై 16, ప్రభాతవార్త,*

కట్టంగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ మాతంగి యాదయ్య మృతి చెందడంతో ఆయన మృతదేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహలు వేరువేరుగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతంగి యాదయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల నాయకులు మిట్టపల్లి శివ శంకర్, కొంపెల్లి యాదయ్య గౌడ్, ముక్కామల శేఖర్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి సైదులు, పోగుల చంద్రయ్య, గాదగోని వెంకన్న గౌడ్, మేడి విజయ్, చిక్కుళ్ళ లింగయ్య, మద్దెల గణేష్, ఐతగోని సైదులు గౌడ్, మైనం అంబేద్కర్, మాతంగి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వెలిమినేడు పీఏసీఎస్‌కు రూ. 3.16 లక్షల ప్రోత్సాహక చెక్కు అందజేత

*చిట్యాల రూరల్, జూలై 16, ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ ఫార్మర్ ప్రొడ్యూ సర్ ఆర్గనైజేషన్ కింద ఎంపిక కావడంతో వీటి కార్యకలాపాల నిమిత్తం రూ.3.16 లక్షల ప్రోత్సాహక చెక్కు అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కోఆపరేటివ్ యూనియన్ మరియు ఎన్సీడీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి సంబంధిత చెక్కును అందు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, గోదాముల అభివృద్ధి, విత్తనాల పంపిణీ, మార్కెటింగ్ విధా నాలను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పీఏసీఎస్ లకు నగదు ప్రోత్సాహకాలను అందజేసిందన్నారు. దీంతో రైతులకు గుణాత్మక సేవలు మరింత వేగంగా అందుబాటులోకి రానున్నా యని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీసీవో పత్యానాయక్, సీఈవో రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంలో కనిపించని అధికారుల పేర్లు

సమయపాలన పాటించని విద్యుత్ శాఖ అధికారులు....!!

కేతేపల్లి మండలం మొత్తంనిత్యం వెలుగుతున్న వీధిలైట్లు....!!





**ప్రభాత వార్త కేతేపల్లి జూలై16** కేతేపల్లి మండలం పరిధిలోని విద్యుత్ కార్యాలయంలో సమయపాలన పాటించలేదని విద్యుత్ అధికారులు, గత మూడు సంవత్సరాలుగా విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు మాత్రమే అధికారులు కనిపిస్తున్నారు, మిగతా టైంలో కనిపించరు, సమయపాలన పాటించాలని అని ప్రజలు చెప్తున్నారు, నిత్యం వెలుగుతున్న వీధిలైట్లు సంవత్సరం నుండి పట్టించుకున్న నాధుడే లేదు, అధికార యంత్రాంగం, గ్రామపంచాయతీ సిబ్బంది నిత్యం విద్యుత్ దీపాలు వెలగడంతో కాలనీ వాళ్ళు అధికారులదృష్టికి తీసుకుపోయిన కూడా పట్టించుకోవడంలేదని కాలనీ వాళ్లు చెప్తున్నారు. కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందని దాని వలన ప్రభుత్వానికి నష్టాన్ని చేకూరుతుందని చెప్తున్నారు. నిత్య వీధిలైట్లు వెలగకుండా ఆన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటు చేయాలని కరెంటు వృధా కాకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైనచర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వానలు పడాలని పూజలు



**చిట్యాల, జులై 16, ప్రభాతవార్త** వర్షాలు కురవాలని కోరుతూ స్థానిక ముత్యా లమ్మ గూడెం మహిళలు కప్పకాముడు పూజలు నిర్వ హించారు. ఇంటింటికి తిరుగుతూ వర్షాలు కురవాలని కప్పకాముడు ఆడారు. కొలను చెలిమి బాలమ్మ, మేకల రమణ, ఆగు సైదమ్మ, వరికుప్పల ఇంద్ర, కంభం పాటి శోభ, మునుగోటి అండాలు, మంగలి కోటమ్మ, కాలేరు పుష్ప, సైదారి, రజియా తదితరులున్నారు.

# స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్,జూలై16,ప్రభాతవార్త:




విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిఎస్ఎఫ్ఐ నేత సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థులతో కలసి కురవి గేట్ నుండి కలెక్టరేట్ వరకు గుగలోతు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా బుర్ర వీరభద్రతో కలసి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడా ఇచ్చిన హామిలు అమలు చేయలేయకపోవడంతోనే విద్యార్థులు బిఆర్ఎస్‌ను గద్దె దించారని, గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల గోడు పట్టించుకోకపోతే బిఆర్ఎస్ గతి పడుతుందని హెచ్చరించారు. విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. మాలోతు శాంతికుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్, వసతి గృహాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయని, బెస్ట్ అవైలబుల్ స్కీం నిదులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూక్య శ్రీకాంత్, జిల్లా నాయకులు దేవెందర్, శివవర్మ, జవహర్‌లాల్, రమేష్, ప్రవీణ్, లక్ష్మణ్, దిలీప్, పావని, మౌనిక, స్వప్న, తరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# గిరిజన పాఠశాలలో ఏసీబీ తనిఖీలు

**-సౌకర్యాల కల్పన సరిగా లేదంటున్న అధికారులు**

**-ఏసీబీ డిఎస్పి సాంబయ్య**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏసీబీ డీఎస్పి సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివరాలు వెల్లడిస్తూ పాఠశాలలో ఇరెగ్యూలర్స్ ఉన్నాయనే సమాచారం మేరకు ఫుడ్ సెఫ్టి, లీగల్ మెట్రాలజి, ఆడిట్ అధికారులతో కలసి తనిఖీలు చేపట్టామన్నారు. హాస్టల్, స్కూల్‌లో శుభ్రత లేదని, ప్రభుత్వం నుండి వచ్చిన స్టాక్ కూడా మెయింటనెన్స్ చేయడం లేదన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన సీసీ కెమెరాలను బిగించినా అవి పనిచేయడం లేదన్నారు. కొన్ని గదులకు తలుపులు కూడా లేవన్నారు. పాఠశాలలో హెచ్.ఎం, వార్డెన్‌లు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారన్నారు. వీరిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

# మండుతున్న ఎండలతో ఎండిపోతున్న వరినార్లు

**-ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తుకుంటున్న రైతులు**

బయ్యారం,జూలై16,ప్రభాతవార్త:



జిల్లాలోని బయ్యారం మండలంలో తీవ్ర వర్షాబావం కారణంగా మండుతున్న ఎండలతో రైతుల కళ్ల ఎదుటే వరినార్లు ఎండిపోతున్నాయి. వివరాల్లోకి వెళితె మండలంలోని కస్తూరి నగరం గ్రామంలో కొంతమంది గిరిజన రైతులు 25కేజీల జైశ్రీరాం విత్తనాలకు సుమారుగా 1500లకు కొనుగోలు చేశామని నారు ఎండిపోయిన తర్వాత వర్షాలు పడితే సమయానికి నారు అందకపోతే పొలం బీడు అవుతుందని ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ట్యాంకర్ల ద్వారా నారుమడికి నీటిని అందిస్తున్నారు.

# బయ్యారం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా రాజమణి

బయ్యారం,జూలై16,ప్రభాతవార్త:



బయ్యారం ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా రాజమణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అద్యాపక బృందం నూతన ప్రిన్సిపల్‌కు బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. అద్యాపకులు నరేంద్ర రాజు, సంతోష్, కుమారస్వామి, గిరి, సరిత, స్నేహ, సదాశివుడు, భాస్కర్, రాజేష్, రాజు, బాబులాల్, మనోజ్‌కుమార్, వెంకటలక్ష్మి, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,జూలై16,ప్రభాతవార్త:




సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మహాత్మ జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో సైబర్ సెఫ్టీ, సైబర్ సెక్యూరిటి అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సిఐ పాల్గొని మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దన్నారు. ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నగదు కాజేస్తారని, అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయవద్దన్నారు. సైబర్ నేరస్తుల ఆఫర్లకు లొంగిపోయి వారి వలలో చిక్కొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌కుమార్, సిబ్బంది, పాఠశాల అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞానవంతమైన సమాజంలో గ్రంథాలయాల పాత్ర కీలకం

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

విజ్ఞానవంతమైన సమాజంలో గ్రంథాలయాల పాత్ర కీలకమని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి గ్రంథాలయాల పన్నుపై ఆధారపడి ఉన్నందున గ్రామపంచాయతీలు, మున్సిపాలిటిలు వసూలు చేసిన పన్నులను ఎప్పటికప్పుడు గ్రంథాలయ సంస్థకు చెల్లించి అభివృద్ధికి దోహదపడాలన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ప్రజల భాగస్వామ్యం, మహాదాతల దాతృత్వం, ఔదర్యం ఎంతైనా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించి విజ్ఞానవంతమైన సమాజం కోసం కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మున్సిపల్ కమిషనర్‌లు రాజేశ్వర్, విజయ్ ఆనంద్, నిరంజన్, శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, లావణ్య, సంపత్, దేవెందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపుజోత్సవ వేడుకలు

బయ్యారం,జూలై16,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని కోదండ రామచంద్రస్వామి ఆలయం, గంధంపల్లి గ్రామంలోని రామాలయంలో బుధవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపుజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా బౌతిక్ జంపాల సోమయ్య, పూర్తికాలం కార్యకర్త సందీప్, జిల్లా బాధ్యులు రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 1925లో నాగపూర్‌లో హెగ్డే స్థాపించారన్నారు. స్వాతంత్ర్యం రాకముందే దేశంలో సంఘం ఆవశ్యకతను, భారతదేశంలోని హిందూ ఐక్యతా, వ్యక్తి స్వాభిమానం తదితర అంశాలపై విపులంగా సభ్యులకు వివరించారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ జవాన్ సతీష్, ఆర్మీ జవాన్‌గా పనిచేస్తున్న రాజులను ఘనంగా సన్మానించారు. మండల ఇంచార్జ్ రాందాస్, తుమ్మల శ్రీనివాసరావు, ఊకే రామూర్తి, దాసరి క్రాంతి, చంద్రయ్య, రాంబాబు, రుద్రయ్య, రామారావు, జై, కనకయ్య, లక్ష్మిపతి, మహేష్, పృద్వి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో గంజాయి కలకలం..?

బయ్యారం,జూలై16,ప్రభాతవార్త:



మండలంలోని ఇల్లందు-గంధంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం కొత్తపేట పంచాయతీ పరిధిలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుంది ఎవరు?, ఎన్ని కేజిలు దొరికిందో, పూర్తి వివరాలు పోలీసులు వెల్లడిస్తే గాని మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది. దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా గంజాయిని రవాణా చేస్తున్న కొంతమందిని పట్టుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలి

**వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



బుధవారం అంబేద్కర్ భవన్‌లో ఘనంగాఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించి వర్షన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్ పర్తి మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమా, మహి ళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసి బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డు ల అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసి బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్తు రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సంఘాలకు రూ.10 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 40.కోట్ల 45 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.7 కోట్ల 76 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3532 మహిళా సంఘాలలో 39,212 మంది సభ్యులున్నారని తెలిపారు. మహిళలు తలుచుకుంటే చేయలేనిది ఏమీ ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాభ్యాసం వరకు అన్నింటిలోనూ మహిళలు ముందుంటారని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యావార వేత్తలుగా తయారు చేయన్నున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యా వార, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మ హిళా సంఘాల ద్వారా 3 కోట్ల రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ హసన్ పర్తిలో ఏర్పాటు చేస్తున్నామని, తద్వారాప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేల చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హసన్ పర్తి, పర్వతగిరి, వర్షన్నపేట లోని 3 మహిళా సమాఖ్యలకు కోటి 18 లక్షల వ్యయంతో 3 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి మహిళలచే ఆర్టీసీ కు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. డిఆర్డీవో ఆధ్వర్యంలో 16 కేంద్రాల ద్వారా165 మందికి మహిళలకు కట్టుమిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తుస్తున్నామని, రెండు వందల లోపు ఉచిత విద్యుత్తు, రూ. ఐదు వందలకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1010 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 3850 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 4860 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి నాకంటూ సొంత ఇల్లు ఉండాలి అనేది కల గానే మిగలకుండా ఇందిరమ్మ ఇండ్లను విడతల వారిగా మంజూరు చేస్తూ నిరుపేదల కలలను నిజం చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మహిళలు రానున్న రాజకీయాల్లో మహిళలకే ప్రాధాన్యం ఇచ్చుటకు ముఖ్యమంత్రి కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాలచే ప్రదర్శించిన ఉత్పత్తులను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ఫ్ డైరెక్టర్ నవీన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీవోలు కౌసల్యాదేవి, మెనూ శ్రీను, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నాలుగు మండలాల సింగిల్ విండో చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య జవాన్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



పారిశుద్ధ్య జవ్వాన్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయి కలిసి పారిశుద్ధ్య జవాన్లతో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య జవాన్ల సేవలు వెలకట్ట లేనివని, వారు లేనిదే ప్రజారోగ్యం లేదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మన సమాజానికి వెన్నెముక వంటి వారిని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ వీధులు మురికివాడలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం ద్వారా వ్యాధులు రాకుండా చూడాలన్నారు. జవాన్లు ప్రతిరోజు నాలుగు సార్లు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని, మ్యానువల్ గా హాజరున పరిగణించబడదని తెలిపారు. 100!! ఇంటింటి నుండి స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడంతోపాటు ఏ వార్డులో సేకరించిన చెత్తను అదే వార్డులో వింగ్రో కంపోస్ట్ చేయాలన్నారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ తడి పొడి చెత్త పై నగరవాసులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి డివిజన్ కు ఇద్దరు జవాన్లు మాత్రమే ఉండాలని, బదిలీ వర్కర్ల అటెండెన్స్ ఇచ్చినట్టు చర్యలు తీసుకొంటామని అన్నారు. 15 రోజులు విధులకు గైరు హాజరు అయిన ఔట్ సోర్సింగ్ జవాన్లను విధుల నుండి తొలగించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు డ్రైనేజీలనుశుభ్రం చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు సాయంత్రం ఇన్స్పెక్టర్లు జవాన్లు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలి

**కలెక్టర్ స్నేహ శబరీష్.. కలెక్టరేట్ లో టీబీ పేషంట్లకు న్యూట్రిషియన్ కిట్ల పంపిణీ**

ప్రభాత వార్తా సుబేదారి :



క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవా లని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 20 న్యూట్రిషియన్ కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టీబీ పేషంట్ల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవాలని, అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని అన్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని వారికి చికిత్స సమయంలో పోషణ సహకారంను అందించినట్లయితే సమాజంలో క్షయ వ్యాధిని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని దానికి అందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్, ప్రసన్నకుమార్, మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్, జిల్లా టిబి కోఆర్డినేటర్లు సుష్మ , నగేష్, సూపర్వైజర్ విజయ్ హెల్త్ విజిటర్ అంజమ్మ సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

శాయంపేట,జూలై 16, (ప్రభాతవార్త)



పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 15 మంది విద్యార్థులకు మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ మేరకు బుధవారం మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ (కరీంనగర్) వారు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ గడ్డం బిక్షపతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిక్షపతి మాట్లాడుతూ..పదో తరగతిలో మంచి మార్కులు సాధించడం మొదటి దశేనని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులు ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన కోసం క్రమశిక్షణతో ముందుకెళ్లాలని సూచించారు. మధురమ్మ మెమోరియల్ ట్రస్టు వారు అవార్డ్స్ ను అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

గూడూరు, జూలై 16, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డ జన్మదిన వేడుకలను బుధవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ఎంఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, ఎండి రసూల్, రాసమల్ల యాకయ్య, సమ్మెట శ్రీనివాస్, పెరాల సురేందర్, ఒర్సు రాజేందర్, పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు

**గ్రేటర్ వరంగల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయి**

**బల్దియా పరిధి లోని పలు ప్రాంతాల్లో అభివృది పనులపై క్షేత్ర స్థాయిలో పరిశీలన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



అభివృద్ధి!!వనులలో నాణ్యత ఉంటేనే బిల్లులచెల్లింపు జరుగుతోందని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి పేర్కొన్నారు. బుధవారం బల్దియా పరిధిలోని వర్షన్నపేట నియోజకవర్షంలోని కొత్తపేట పైడిపల్లి, నవభారత్ కాలనీ ప్రాంతాల్లో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపు నిమిత్తం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తపేట పైడిపల్లి, నవభారత్ కాలనీ ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గరోడ్లు, డ్రైన్ల నాణ్యత, రోడ్ వెడల్పు, లోతు!! పరిశీలించారు. ఎం బి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపంఉంటే!!!బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. !!కమిషనర్ వెంట ఈఈ సంతోష్ బాబు, స్మార్ట్ సిటీ పిఎంఈ ఆనంద్ వోలేటి, డిఈ రవి కిరణ్, ఏఈ లు తదితరులు ఉన్నారు.

# 18,19న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు

**జనగామ రూరల్, జూలై 16 ప్రభాతవార్త**

దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్ చేసి జనగామ జిల్లాలోని రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18,19 తేదీలలో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాలు ఎదుట ఆందోళనలు జయప్రదం చేయాలని శామీర్‌పేటలోని ఊరకుంట చెరువును సందర్శించినట్లు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యాచందునాయక్ తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా లిఫ్టింగ్ చేసి జనగామ ప్రాంతంలోని 9రిజర్వాయర్లు అదేవిధంగా 723



చెరువులు కుంటలను నింపడంలో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నదని నేటికీ గోదావరి జలాలను పూర్తిస్థాయిలో లిఫ్టింగ్ ప్రారంభించలేదని, గత వారంరోజుల నుండి లిఫ్టింగ్ చేస్తున్నామని ప్రభుత్వ అధికారులు మాట్లాడుతున్నారు. కానీ ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. రైతాంగని రక్షించుకోవాలని ఏకైక డిమాండ్ తో జిల్లాకు సాగునీరు అందించి చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగాచర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా సురేష్ నాయక్, తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, ఉర్సుల కుమార్, రైతులు ఆవుల శ్రవణ్, నేతాజీ, తాండ్ర ఆనందం, చింతకింది రాజు, కర్రె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్‌స్కూల్ హెచ్‌బీటీ నియామకాలలో అవకతవకలు

**నర్మెట, జూలై 16 ప్రభాతవార్త :**

నర్మెట్ట మండలకేంద్రంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్టీఐ యాక్టివిస్ట్ ఎండీ తఫ్జిల్, పూర్వహార్లీ బేస్ట్ టీచర్ ఆయిలపాక సాగర్ తీవ్ర ఆరోపణలు చేశారు. వారు మాట్లాడుతూ నర్మెట్ట మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను కాంట్రాక్టు పద్ధతిలో (హార్లీ బేస్డ్ టీచర్ - హెచ్‌బీటీ) నియమించిన ఉపాధ్యాయుల నియామకాల్లో గందరగోళం, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ప్రిన్సిపాల్ పుష్పకుమారి హెచ్‌బీటీ నియామకానికి రెండు మార్లు ఫోటో ప్రకటన ఇచ్చినప్పటికీ,



నియామకాల్లో పారదర్శకత లేకుండా తన ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారని వారు ఆరోపించారు. మొత్తం ఆరుగురిని నియమించిన ఆమె, కేవలం ఇద్దరినే నిబంధనలకు అనుగుణంగా ఎంపికచేసి, మిగతా నలుగురిని నియమ నిబంధనలకు విరుద్ధంగా నియమించారన్నారు. గతంలో ఆమె పనిచేసిన లింగాలఘనపురం మోడల్ స్కూల్ నుండి నలుగురు అధ్యాపకులను నర్మెట్టకు తన ప్రైవేట్ పరిచయాల మేరకు తీసుకువచ్చినట్లు వారు వివరించారు. దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్, డీఈఓ, అదనపు డైరెక్టర్ ఈ విషయంలో తక్షణం స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, అర్హులైన అభ్యర్థులను మాత్రమే అధ్యాపకులుగా నియమించాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

# పేద ప్రజల కళ్లల్లో ఆనందం చూస్తున్న ప్రజాప్రభుత్వం

**రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**

పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని కాంగ్రెస్ ప్రజాపాలన చూస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజల మన్నులను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని అన్నారు. ప్రజలకు తెల్ల రేషన్ కార్డుపై ఉచిత సన్న బియ్యం పంపిణి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, విద్యార్థులకు విద్యాభివృద్ధికి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కాంగ్రెస్ ప్రభుత్వం చెరగని ముద్ర ఆమె అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారాని ఆమె అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక లేనిపోని అబండాలను ప్రభుత్వంపై వేస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మె స్థితిలో లేరని తప్పుడు ఆలోచనలతో చూస్తున్న వారి ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని వారు కోరారు. కుటుంబ పాలనతో పేద ప్రజలను ఏనాడు పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో నూకలు చెల్లినాయని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేరే విధంగా ప్రచారాలను ముమ్మరంగా చేయాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.

# ఘనంగా వనమహోత్సవం

**జనగామ టౌన్, జూలై 16 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో గల 13షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలలో,5రెసిడేన్షియల్ స్కూల్స్‌లో బుధవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లాలో గత వారం రోజులుగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల జనగామలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వన మహోత్సవం ప్రాధాన్యత, పర్యావరణం, జీవ వైవిధ్యంలో శాస్త్రవేత్తల పాత్ర తదితర అంశాలపై



ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డా. విక్రమ్‌కుమార్, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం

**బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :**

వైద్య ఖర్చులకు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకొని ఆర్వీఎం ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను కోడూరు శివకుమార్‌గౌడ్ రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. టైలర్ వృత్తి చేసుకుంటూ రేక్కాడితే గాని డొక్కాడని రమేష్‌కు ఆర్థిక సాయం అందించిన గాను అతని కుటుంబ సభ్యులు శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు పరామర్శించిన వారిలో వంచ వెంకట్‌రెడ్డి, ఎలికట్టే శ్రీనివాసు గౌడ్, కందుకూరి కనకరాజు, గూడెంల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



## వానలు కురియాలని జలాభిషేకం



**బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గ్రామస్థులు అందరూ పాడిపంటలు ఎండిపోతున్నాయని వానలు కురవాలని గ్రామంలో ఉన్న శివాలయంలో బిందెలతో శివునికి జలాభిషేకం చేశారు. వానలు సమృద్ధిగా కురవాలని దేవుని మనసా వాచా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు శివకుమార్ గౌడ్, ఉమ్మెత్త అనంతరెడ్డి, వంచ కిష్టారెడ్డి, చెరుకు కృష్ణారెడ్డి, చల్ల మైపాల్‌రెడ్డి, కొండి ఉప్పల్‌రెడ్డి, వంచ నరసింహారెడ్డి ఎలికట్టే శ్రీనివాస్, గుత్తి సిద్ధిరాములు, మల్గ శ్రీకాంత్, చీర నరేష్, గందె నవీన్, బాణాల శ్రీనివాస్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కర్రే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ సుశీల అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న తన కూతురి 2009-10వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు భాదిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి దశదిన కర్మ క్రతువు కోసం ఇరవై ఒక్క వేల నాలుగు వందల రూపాయలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి కర్ణాకర్, భైరగోని హేమలత, వాసవి, సురేష్, జంగ రవి, అనిల్, అంకం రాజు, కనకరాజు, శేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పరామర్శ

**తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :**



ఇటీవల ప్రమాదానికి గుర్తై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ మేయినాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మండల కేంద్రానికి చెందిన జెగ్గయ్యపేట బిఆర్ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య స్థితి గతులు తెలుసుకున్నారు. ప్రజా నాయకుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్, మాజి వార్డ్ మెంబర్ పరుమని కొమురయ్య, ఆవుల సంపత్, ఆవుల కనకయ్య, సొంటెక్క మొగిలి, ఏసొల్లా రాజు, గొలుసుల రాజు, సొంటెక్క కనకయ్య, సొంటెక్క చంద్రయ్య, గొలుసుల కర్ణాకర్, దేవులపల్లి రవి, బత్తుల రాజు పాల్గొన్నారు.

# అరుణోదయ రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయండి

నర్సంపేట, జూలై 16, (ప్రభాతవార్త)

ఈనెల 19న ఇల్లందులో జరుగు అరుణోదయ రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర నాయకులు అన్నారు.దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పాలనలో ప్రజల మౌలిక సమస్యలు పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజా సంపాదన దోచిపెట్టి ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ మోడీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర నాయకులు ఇట్టబోయిన రవి, గుర్రం అజయ్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ స్థానిక నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆఫీసులో కరపత్రాలను



ఆవిష్కరణ చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీస్తు విభజించు పాలించు అనే నీతిని బిజెపి అవలంబిస్తుందని కలిసి ఉన్న ప్రజల మధ్య కులమతాల పేరుతో వైశ్యామ్యాలు సృష్టిస్తూ దేశంలోని దళిత మైనార్టీలపై దాడులు చేసిందని ఫాసిస్టు పాలన కొనసాగిస్తుందని ఇందులో భాగంగానే అడవి ప్రాంతంలో పోలీసు మిలిటరీ బలగాలతో నింపి అడవిలో నివసిస్తున్న ఆదివాసులను హింసించి చంపుతున్నారని ప్రశ్నించే మేధావులను జైల్లో నిర్బంధిస్తున్నారని కళాకారులుగా దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగంలోనే హక్కుల కోసం నిర్వహించే ఉద్యమానికి ప్రజలంతా ఆసరాగా నిలవాలని జూలై 19న ఇల్లందులో జరుగు రాష్ట్రస్థాయి అరుణోదయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రవితేజ, ఉషాకిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేసిన ఎంఈఓ

నెక్కొండ, జూలై 16, (ప్రభాతవార్త)



మండలంలోని అమీన్‌పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ రత్నమాల బుధవారం టై,బెల్టులు,పలకలు,క్రేయాన్స్ పంపిణీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు రంగారావు, రవీందర్, పాఠశాల హెడ్మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయులు ప్రతాప్, సుల్తానా, డిసిఈబి అసిస్టెంట్ సెక్రెటరీ యాకుబ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### -జయముకి ప్రిన్సిపాల్ డాక్టర్ జానకి

చెన్నారావుపేట, జూలై 16, (ప్రభాతవార్త)



చెడు వ్యసనాలకు అలవాటు పడి విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జయముకి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జానకి అన్నారు.జాగృతి పోలీస్ కళా బృందం,వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజీలో మాదకద్రవ్యాలు వినియోగం నివారణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత గంజాయి,డ్రగ్స్,గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు దూరంగా ఉండాలన్నారు.సైబర్ మోసాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి.అలాగే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి, కాలేజ్ మేనేజ్మెంట్ చంద్రశేఖర్ రెడ్డి, డిన్ అకాడమిక్ ఎండి హమీద్ పాషా, బ్లూ కోట్ హెడ్ కానిస్టేబుల్స్ కళాబృందం ఇంచార్జ్ ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, హెచ్‌సిఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి పూల్ సింగ్, హెచ్‌జిఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పలువురు పరామర్శ

దుగ్గొండి, జూలై 16, (ప్రభాతవార్త)



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతురాలు కుటుంబాన్ని బుధవారం ముదిరాజ్ సంఘం ఉద్యోగ సంఘం బిసి సంఘ నాయకులు మృతురాలు కుమారుడు దండు చిరంజీవిని పరామర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మోపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మోపా యావత్ ముదిరాజ్ జాతికి ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తల్లి లచ్చవ్వ ఆత్మశాంతించాలని భగవంతుని వేడుకున్నారు.తల్లి మరణంతో ఏ ఒక్కరికైనా తీరని లోటు ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రులకు కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో బోయిన అశోక్ ముదిరాజ్, మోపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్, రాష్ట్ర కార్యదర్శి సంగారపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు తళ్ల రవీందర్, నీరటి రాజు, సదానందం, రాజు, ప్రభాకర్, శ్యామ్, యాదగిరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, జూలై 16, (ప్రభాతవార్త)



మండలంలోని అమీనాబాద్ ప్రభుత్వ పాఠశాలలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న హైమ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.వీరి కుమారుడు కార్తీక్-శిరీష దంపతుల ఇషాన్(మనువడు) రెండో పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు,పిల్లలతో కలిసి వెంకన్న దంపతులు కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిళ్లు ఉచితంగా అందజేశారు.ప్రతి సంవత్సరం మనవడి పుట్టినరోజు సందర్భంగా మాకు తోచినంతా పాఠశాల విద్యార్థులకు సేవా,సహాయ కార్యక్రమం చేస్తున్నామని వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, వెంకన్న కుటుంబ సభ్యులతో కూడిన ఫోటో ఫ్రేమ్‌ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంటును అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, కదారి సాయిలు, బోద రవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను పరిష్కరించాలి

### -కేయూ వీసీకి వినతిపత్రం అందించిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 (ప్రభాతవార్త) :



కాకతీయ యూనివర్సిటీలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీ. రామచంద్రంను కాంట్రాక్టు అధ్యాపకులు కలిసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పలుఅంశాలను రిజిస్టర్ దృష్టికి తీసుకుపోయారు. ఇందులో ప్రధానంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకి తక్షణమే వచ్చే నెలనుండి పేస్లిప్స్ ఇవ్వాలని, సర్వీస్ ర్యాటిఫికేషన్ పి.హెచ్. డిగ్రెడ్ షిప్, అకడమిక్, మెటర్నిటీ లీవ్స్, రిటైర్మెంట్ బెనిఫిట్, వివిధ డిపార్ట్మెంట్లలో డిసి కమిటీ మెంబర్లుగా, ఆర్ట్స్ కళాశాల వివిధ కేయూ అనుబంధ పీజీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఇన్చార్జిలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను డి.సి కమిటీ సమావేశాలకి మెంబర్లుగా ఆహ్వానించాలని కోరారు. దీనికి రిజిస్టార్ స్పందిస్తూ విసితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.బి.సతీష్, డా.మాదాసి కనకయ్య, డా. టీ నాగయ్య, డా.బ్రహ్మం, డా.సాదురాజేష్, డా.జూల సత్య, డా.ఆరూరి సూర్యం, డా.సాయిచరణ్, డా. బి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

### -వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

### -0 నుండి 16 సంవత్సరాలలోపు వేయించాలి

దుగ్గొండి, జూలై 16, (ప్రభాతవార్త)



చిన్న పిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు .మండల కేంద్రంలో ఉపకేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. చిన్నపిల్లల వాక్సిన్ చూశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 16 సంవత్సరాలలోపు టీకాలు వేయించాలన్నారు. ఈ టీకాలు వేస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.పిల్లల ప్రతి ఇంటికి వెళ్లి తప్పకుండా తెలుసుకోవాలన్నారు.పిల్లలకు ఈ టీకాలు వేయించడం ద్వారా ప్రాణంతక వ్యాధుల నుండి పిల్లలను కాపాడుకోవచ్చునని అన్నారు.

## కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం

చెన్నారావుపేట, జూలై 16, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు సిద్దన రమేష్‌ను తోపన గడ్డ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు విజయ్ సింగ్ ఆధ్వర్యంలో అమీనాబాద్‌లో బుధవారం ఘనంగా సన్మానించారు. రమేష్ ఎన్నికైన విషయం తెలిసిందే ఈ మేరకు తోపన గడ్డ తండా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించారు.అనంతరం మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో మండల అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సహకరించిన మండల నాయకులకు మాజీ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు మాలోతు సురేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధావత్ శివ, బానోతు లక్ష్మ, బానోతు శ్రీనివాస్, వాంకుడోతు భద్రు, గుగులోతు జయరాం, ధారావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికైన అండర్ మేనేజర్లకు అభినందనలు

భూపాలపల్లి, జూలై 16, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన అండర్ మేనేజర్ (ఇంటర్నల్) పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన భూపాలపల్లి ఏరియా ఉద్యోగుల ని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తన ఛాంబర్ లో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి అండర్ మేనేజర్ గా సెలెక్ట్ అయిన మీరు సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని వారు కోరారు. మరియు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బదిలీ అధికారికి సన్మానం

భూపాలపల్లి, జూలై 16, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఫైనాన్స్ డీజిఎం సురేఖ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సురేఖ గారిని శాలువా తో సన్మానించారు. అనంతరం చెట్టును అందించడం జరిగింది . జిఎం మాట్లాడుతూ సురేఖ భూపాల్ పల్లి ఏరియా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు చాలా సేవ చేశారని, ఏ ఫైల్ అయినా చాలా త్వరగా, ఏమైనా అడ్డంకులు ఉన్న సత్వరం చర్యలు చేపట్టే వారిని ఆమె లేని లోటు భూపాలపల్లి ఏరియాకు స్పష్టంగా కనపడుతుందని ఆయన కొనియాడారు. అలాగే బదిలీపై వెళ్లే ఆర్.జి త్రీ ఏరియాలో కూడా ఇలానే మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవీంద్ర, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి. రవీందర్, ఏజీఎం ఐడి జోతి, ఏజీఎం ఈ అండ్ ఎం మాల ఎర్రన్న, ఏరియా సేఫ్టీ అధికారి జి ఎల్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ మారుతి, ఐటి మేనేజర్ రజిని మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకే కార్యక్రమాలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూపాల పల్లి, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్ మండలాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే నిర్వహణ లో ఎంపిడీవోలు, ఎస్బిఎం కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.భూపాలపల్లి, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోనిగ్రామ పంచాయతీల్లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య పరిస్థితిని మెరుగుపర్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్బిఎం కో ఆర్డినేటర్లు తెలిపారు. సర్వే నిర్వహణలో చెత్త నిర్వహణ తీరు, తరలింపు, ప్రభుత్వ సంస్థల సహకారం తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. వ్యర్థాలు. నిర్వహణ, సర్వేలో తడి, పొడి చెత్త వేరు చేయడం, ఇరుగుపొరుగు పరిశుభ్రత, ఇంటి పరిసరాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఇంటిదగ్గర శౌచాలయాలు, శుద్ధమైన తాగునీటి సదుపాయం తదితర అంశాలను పరిశీలించారు.



# మినీ ట్రాలీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా వేముల రాజు

చిట్యాల, జూలై 16 ప్రభాతవార్త :



శ్రీ లక్ష్మీ నరసింహ మినీ ట్రాలీ యూనియన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు అంబాల రాజు తెలిపారు. అధ్యక్షుడిగా వేముల రాజు, ఉపాధ్యక్షుడిగా పిట్టల నాగరాజు, కోశాధికారిగా నిమ్మల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మోత్కూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కంచు కుమార్, ఆడిట్ సభ్యులుగా తాటిపల్లి శ్రీనివాస్, టేకు వేణు, తాటి కంటి రాజు, సలహాదారులుగా సాధుల తిరుపతి, ఏ కు కిషన్, చర్ల చందు, కార్యవర్గ సభ్యులుగా మోటం రాజు, కనుకుంట్ల అనిల్, పుల్ల శ్రీకాంత్, చెక్క విజేందర్, లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేముల రాజు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# విజయవంతమైన మూడురోజుల శిక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్, హైదరాబాద్ వారు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఈనెల 14 నుండి బుధవారం వరకు విజయవంతంగా జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో విశ్వవిద్యాలయం తరఫున సీనియర్ అసిస్టెంట్ రాము బన్నూర్కర్, క్లర్క్‌కమ్‌టైపిస్ట్ డి. ప్రవీణ్ కుమార్ పాల్గొని, విజయవంతంగా శిక్షణ పూర్తిచేశారు. ఈ శిక్షణలో "ఎమర్జింగ్ టెక్నాలజీస్"పై అవగాహన కల్పించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ప్రస్తుత కాలానికి సంబంధించిన టెక్నాలజీలపై విపులంగా సమాచారం అందించారు. డిజిటల్ రిస్క్స్, సైబర్ సెక్యూరిటీ అంశాలపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో రాష్ట్రవ్యాప్తంగా 60మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఐటి ఫ్యాకల్టీ సిహెచ్.శిరీష, ఇతర నిపుణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరి శిక్షణను ప్రశంసిస్తూ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి , రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందనలు తెలిపారు.

# ఆగస్టు 19నుంచి తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలో"తెలంగాణ సైన్సు కాంగ్రెస్" సమావేశం కాకతీయ విశ్వవిద్యాలయం వేదికగా ఆగస్టు 19 నుండి 21 వరకు ప్రతిష్టాత్మక తెలంగాణ సైన్సు కాంగ్రెస్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ప్రకటించారు. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో సైన్సు విభాగాల అధిపతులు, ప్రొఫెషనల్ కాలేజీల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పత్రాలు సమర్పించి, సదస్సులో నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. మంగళవారం జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వనరుల సమీకరణ, వసతుల ఏర్పాట్ల వివరాలను లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య బి.కృష్ణ వేణి, ఆచార్య ఎన్.ప్రసాద్, డాక్టర్ బి.రమ, డాక్టర్ కే.భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సందడిగా గోరింటాకు వేడుకలు

భూపాలపల్లి, జూలై 16, ప్రభాతవార్త



ఆషాడ మాసం పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ లో గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా ఆధ్యక్షురాలు ఏనుగు సునీత రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా మొదటగా సేవా ఆధ్యక్షురాలు గారికి సేవ సభ్యులు గోరింటాకు చేతులకు పెట్టి , సేవ సభ్యులదరికి గోరింటాకు పోటీలను నిర్వహిచడం జరిగింది . ఈ గోరింటాకు పోటీలలో విజేతలు అయినవారికి బహుమతులను సేవ ఆధ్యక్షురాలు చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గోరింటాకు చర్మ వ్యాధుల నుంచి రక్షి స్తుందని, ఒంట్లోని వేడిని తగ్గిస్తుందని, గోరింటాకు అనేది సాంప్రదాయకంగా, సౌందర్య సాధనంగా, ఆషాడ మాసం లో గోరింటాకు అలంకరణ, తెలుగు వారి సంప్రదాయం అని తెలియజేశారు. అలాగే సేవ సభ్యులు అందరూ కలిసి మెలసి వుండాలి అని,స్నేహ పూర్వక వాతావరణం లో అన్నీ వేడుకలలో నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవ సెక్రటరీ లక్షి త్రీ, సేవ సభ్యులు పుష్పాలత, జ్యోతి ,రాజేశ్వరి మల్లేశ్వరి, సేవ సభ్యులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే గండ్రపై ఆరోపణలు

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య

రేగొండ జూలై 16 ప్రభాతవార్త :

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఉమ్మడి రేగొండ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పకాయల నరసయ్య మాట్లాడుతూ గోరికోతపల్లి మండలం ఏర్పాటు చేసినట్లే చేసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తప్పించుకున్నాడని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండలంలో చేస్తున్న అభివృద్ధి కనబడడం లేదా అని అన్నారు. ఇప్పటికే గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలు నిర్మాణానికి పూర్తి కావస్తున్నాయని అన్నారు. వారం రోజుల్లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు సన్నాహం చేస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పిన మీకు జ్ఞానం రాలేదా అని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పై ఆరోపణ చేస్తే ప్రజలే నీకు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నమి రవి, నాయకులు సుదర బోయిన ఓం ప్రకాష్, పట్టెం శంకర్, పొనుగంటి వీరబ్రహ్మం, గండి తిరుపతి, తోకల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

**తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ**

**ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి**

**పైలెట్ ప్రాజెక్టు క్రింద ll పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి**

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షించిన విద్యా కమిషన్ చైర్మన్**



**ఖమ్మం, జూలై 16, ప్రభాతవార్త:**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష ్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష ్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు.

దీనిని ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అన్నారు. 11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై 16, ప్రభాతవార్త**

నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు. ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు. జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా, మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి., ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించ నున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికత విపరీతంగా పెరిగిందని, ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ అప్ డేట్, బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాస్ పోర్ట్ సేవలు , హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. సి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా, సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు. అనంతరం సి.ఎస్.సి. దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి, ఎస్.హెచ్.జి. మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. ప్రాజెక్టు మేనేజర్ బి. హరికృష్ణ కుమార్, టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్, సురేష్ కుమార్, ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరో ఇద్దరికి ట్రిపుల్ ఐటిలో సీట్లు

*గూడూరు, జూలై 16, ప్రభాతవార్త*

మండలానికి చెందిన మరో ఇద్దరు విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటిలో ప్రవేశం లభించినట్లు ఎమ్యీఓ రవికుమార్ తెలిపారు. బాసర ఆర్జీయూకేటి విడుదల చేసిన రెండవ దశ అడ్మిషన్ల జాబితాలో పొనుగోడు హైస్కూల్‌కు చెందిన విద్యార్థి వేణుకుమార్, అయోధ్యాపురం హైస్కూల్ విద్యార్థి కోరం కావ్యకు అవకాశం లభించిందన్నారు. దీంతో ఇప్పటివరకు మండలానికి చెందిన పదిమంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో ప్రవేశాలు లభించాయి. కాగా ఇందులో ఒక పొనుగోడు పిఎంశ్రీ పాఠశాల నుండే ఏడుగురు విద్యార్థులకు అవకాశం లభించింది. ఇదిలా ఉండగా మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు బుధవారం నోటు బుక్కుల పంపిణి పూర్తి చేసినట్లు ఎమ్యీఓ తెలిపారు.

## వాగ్దేవి పాఠశాలలో బోనాల ఉత్సవాలు

*హుజూర్ నగర్ టౌన్, జులై 16, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి హైస్కూల్ లో తెలంగాణ పండగ అయిన బోనాల పండగ ఉత్స వాలు విద్యార్థులు, ఉపా ధ్యాయ బృందం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తెలంగాణ బోనాల సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామ దేవతల, పోతురాజుల వేషధారణల విన్యాసాలతో చక్కగా అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ జాల జ్యోతి బాబు, ప్రిన్సి పల్ గంగాధర్ లు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన తెలంగాణలో ని సంస్కృతి, సంప్రదాయాలకు నెలవైన బోనాల సంబరాలు నిర్వహించి, పండుగ ప్రాధాన్యత తెలంగాణ సంస్కృతి ని తెలియ జేస్తున్నామన్నారు ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయినిలు నాగ లక్షి ్మ, మోనిక, స్వతంత్ర, కళ్యా ణి, ఉపేంద్ర, గృహలక్షీ ్మ, సునీత, పుష్ప, ఇంద్రజ, విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## చదివే సమాజంలో ప్రతి వ్యక్తిని ఉన్నత స్థానానికి చేరుస్తుంది డిఎస్పి శ్రీధర్ రెడ్డి



మునగాల జులై 16 ప్రభాతవార్త

చ్తదువే ప్రతి వ్యక్తిని ఉన్నత స్థానానికి చేరుస్తుందని కోదాడ డిఎస్పి మామిళ్ళ .శ్రీధర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల లో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చు కోవాలన్నారు. విద్యార్థి దశ నుండి విద్యా భ్యాసంపై ఏకాగ్రతతో చదివి నట్లయితే ఉన్నత శిఖరాల అధిరోహించ వచ్చునారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, విద్యార్థి దశలోనే ప్రతి విషయానికి విద్యార్థులు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో జీవితం అందాకారంలో కి పోతుందన్నారు.ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ అత్యంత ప్రధానమని పాఠశాల విద్య , కళాశాల విద్యలో ఎక్కువ మంది విద్యార్థులు చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల అవకాశాలను అందిపుచ్చుకొని బాగా కష్టపడి చదివి ప్రయోజకులై ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలు నెరవేర్చే విధంగా ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రత్యేక అధికారి సునీతారాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానిక పోలీస్ సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



కోదాడ, జులై 16, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో బుధవారం చోటుచేసుకుంది పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కానుగ బండ గ్రామానికి చెందిన వెంకటేష్ (23) మఠంపల్లి మండల కేంద్రంలో చేపల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు వ్యక్తిగత పనులు నిమిత్తము కోదాడకు వస్తున్న క్రమంలో బాలాజీ నగర్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు మృతుడి తండ్రి ఈదా గోపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు.

## జిల్లా జేఏసీ కోశాధికారిగా కొండా సైదులు

గరిడేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ జిల్లా జేఏసీ కోశాధికారిగా మండలంలోని రాయినిగూడెం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ కొండా సైదులు ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు సమక్షంలో బుధవారం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఈ కమిటీలు సూర్యాపేట జిల్లా బిల్ కలెక్టర్ జెఏసి కోశాధికారిగా సైదులు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన బిల్ కలెక్టర్ జేఏసీ గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఎంపిక పట్ల

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



నడిగూడెం, జూలై 16, ప్రభాతవార్త:

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల నమోదు తో పాటు విద్యార్థుల రోజువారి హాజరు శాతాన్ని పెంచాలని ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సంసిద్ధం చేయాలని ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ అధ్యాపకులను కోరారు. బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ విద్యా సంవత్సరం నమోదైన ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు రోజువారి విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు.ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి అధ్యాపకులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నందున , విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నడిగూడెం కళాశాల విద్యార్థులకు బస్సు హాస్టల్ వసతి కల్పించాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జాన్ పాషా అధికారి దృష్టికి తీసుకువచ్చారు.కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.అధ్యాపకులు శ్రీధర్ కృష్ణ మహేష్ వీరన్న ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నియంత్రణలో విఫలం

నడిగూడెం, జూలై 16, ప్రభాతవార్త:



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో, గురుకుల పాఠశాలల్లో, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో గత 18 నెలల కాలంలో వంద మంది విద్యార్థులు మృతి చెందారని భారతరాష్ట్ర సమితి మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యల నియంత్రణలో ప్రభుత్వము విఫలమైందన్నారు. ఫుడ్ పాయిజన్, పాము కాటు, భవనాలపై దూకడము, ఉరి వేసుకుని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నందున ప్రభుత్వము అధికారులు పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. పూర్తిస్థాయి సౌకర్యాలను విద్యార్థులకు కల్పించాలన్నారు. నడిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఈ ఆత్మహత్యకు కారకులు ఎవరో నిర్ధారణ చేసి కఠినంగా శిక్షి ంచాలని విద్యార్థి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో భారత రాష్ట్ర సమితి తరపున న్యాయ పోరాటం చేసి బాలిక కుటుంబానికి న్యాయం చేస్తామని ఆంజనేయులు స్పష్టం చేశారు.

## రైతు గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మునగాల జులై 16 ప్రభాతవార్త

రైతు గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో బి. రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. 17 న నేలమర్రి ,జగన్నాథపురం, మునగాల, 18 న నేలమర్రి, నరసింహులగూడెం, కలకోవ 19 న మాధవరం, నరసింహుల గూడెం,కలకోవ 22 న ఆకుపాముల ,రేపాల, మునగాల 23 న తాడువాయి, రేపాల, నారాయణగూడెం 24 న వెంకట్రాంపురం, సీతానగరం, కోదండరాంపురం 25 న ఈదులవాగు తండా, విజయ రాఘవపురం, ముకుందాపురం 26 న నరసింహపురం, తాడ్వాయి స్టేజ్ , బరాకత్ గూడెం, కృష్ణానగర్ 28 న తిమ్మారెడ్డి గూడెం కొక్కిరేణి 29 న ఆకుపాముల, రేపాల మునగాల 17 నుండి 29 వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ని గ్రామపంచాయతీ కార్యాలయంలో క్లస్టర్ గ్రామాలైనఆకుపాముల ,రేపాల, మునగాల, నేలమర్రి రైతు వేదికల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఏ ఈ ఓ లు భవాని, నాగు ,రమ్య తేజ లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో చేయించుకున్న వాళ్ళు మళ్ళీ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతులు వారి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డుకి లింక్ అయిన ఫోన్ నెంబర్ గల ఫోన్ ను తీసుకొని ఆయా గ్రామాల్లోకి వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారి (తినివీ) లను సంప్రదించి రైతు గుర్తింపు కార్డు కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు నమోదు చేసుకోవాలన్నారు.

# తొర్రూరు వార్త

## నకిలీ విత్తనాలు అనుమతులు లేని పురుగుమందులు విక్రయిస్తే చర్యలు

### వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

నర్సింహుల పేట, ప్రభాతవార్త జూలై 16

నకిలీ విత్తనాలు అనుమతులు లేని పురుగుమందులను విక్రయిస్తే సంబంధిత షాప్ డీలర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు రైతులకు విత్తనాలు ఎరువులు విక్రయించేటప్పుడు తప్పనిసరిగా షాపు నిర్వాహకులు బిల్లులు చెల్లించాలని బిల్లుతోపాటు రైతులు యూరియా కోసం వస్తే యూరియా కొంటే పురుగు మందులు కొనవాల్సిందని ఎవరైనా రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండలంలో ఎలాంటి యూరియా కొరత లేదని సొసైటీ ఆగ్రోస్ కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని మండలంలో ఇప్పటికే 197 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఆయన అన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ లోకి రండి

నడిగూడెం, జూలై 16, ప్రభాతవార్త:

కమ్యూనిస్టు పార్టీ నుండి వెళ్లినవారు తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం నాయకులు బీరవల్లి సీతారామరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా పార్టీ నేటికీ పటిష్టంగా ఉందని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందన్నారు. పార్టీని వీడిన వారంతా తిరిగి పార్టీలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న, ప్రసాదు, పాండు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటి విడుదలకు డిమాండ్

నడిగూడెం, జూలై 16, ప్రభాతవార్త:

సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని మండల పరిధిలో ని ఆయకట్టు గ్రామాల రైతులు కోరుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు సరిపడా ఉన్నందున సకాలంలో విడుదల చేస్తే రైతులు నాట్లు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు కరిగట్టు చేసి సిద్ధంగా ఉంచారు. నారుమల్లు కూడా సిద్ధంగా ఉంచారు. ఎడమ కాలువ నీరు విడుదల చేస్తే నాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. మండల పరిధిలోని రామాపురం, సిరిపురం, వల్లపురం, నారాయణపురం, శ్రీరంగాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలు సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్నాయి. రైతులు నీటి విడుదలకై ఎదురుచూస్తున్నారు. అదునులో నాట్లు వేస్తే ఆశించిన పంట దిగుబడి పొందవచ్చు. ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహకారం

కోదాడ, జులై 16, ప్రభాతవార్త:

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సం ఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. బుధవారం పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులు పొట్ల వర్షిత, షేక్ ఆషీఫా లను అభినందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కలలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, రెడ్ల కుంట మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగమ్మ, పాల్గొన్నారు.




# బాలుర పరిణతి దిశగా సూపర్‌నోవా శిబిరం

**కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో టీ డబ్ల్యూ ఎం ఎస్ఎ స్ బాయ్స్ 4 చేంజ్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడలో ఉన్న టీ డబ్ల్యూ ఎం ఎస్ ఎస్ బాయ్స్ కొత్తగూడ ఆశ్రమ హై స్కూల్ నందు వాయిస్ 4 సంస్థ ఆధ్వర్యంలో జూలై 10, 2025న ప్రారంభమై 10 రోజుల సూపర్‌నోవా శిబిరం విజయవంతంగా కొనసాగుతోందని పాఠశాల హెచ్ఎం సారంగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 ఈ శిబిరం బాలురలో వ్యక్తిత్వ వికాసం, సమాజపు మార్పు పట్ల చైతన్యం కలిగించే దిశగా సాగుతోందన్నారు.ఈ శిక్షణ శిబిరంలో బాలురకు జీవిత నైపుణ్యాలు, లింగ సమానత్వం, ఆరోగ్యం, మానసిక స్థితి, భవిష్యత్ ప్రణాళికలు, నాయకత్వ లక్షణాలు వంటి అనేక ముఖ్య అంశాలపై అవగాహన కల్పించబడింది.ప్రతి రోజూ ఒక ప్రత్యేక అంశంపై శిక్షణ ఇచ్చి, విద్యార్థులను ప్రేరేపించేలా మోటివేషనల్ సెషన్లు నిర్వహించారు.బాలురలో స్వీయ అవగాహన పెంపొందించేందుకు వారి బలాలు, బలహీనతలు విశ్లేషించుకునే అవకాశాలు కల్పించడంతో పాటు, విద్య యొక్క ప్రాముఖ్యత, స్వతంత్రత సాధన, వృత్తి అవకాశాలపై దృష్టి కేంద్రీకరించబడింది. మానసిక ఆరోగ్యంపై అవగాహన,



లింగ ఆధారిత మూఢనమ్మకాల తొలగింపు, శారీరక మార్పులపై అవగాహన, బాల్యవివాహాల దుష్ప్రభావాలు, సమాన హక్కులతో కూడిన సంబంధాల ప్రాముఖ్యతపై చర్చలు జరిగాయన్నారు.ఇతరులను గౌరవించే సంస్కృతి, లింగ ఆధారిత హింసను నిరసించే ధైర్యం, సమాజం పట్ల గౌరవం కలిగే దిశగా విద్యార్థుల్లో మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. హింసను గుర్తించడమే కాకుండా, దానికి ఎదురయ్యే మార్గాలను కూడా విద్యార్థులకు నేర్పించారు.ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సారయ్య బోధనా సిబ్బంది మద్దతుతో పాటు వాయిస్ 4 సంస్థకు చెందిన ఫీల్డ్ కోఆర్డినేటర్ గోనె సిద్ధి వినాయక్ మరియు కౌన్సిలర్ నిశాంత్ రాజ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు కాంగ్రెస్‌కు చెంప పెట్టు కావాలి

## బిఆర్ఎస్ సమావేశంలో మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే

**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

రానున్న స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చెంప పెట్టు కావాలని, అందుకు గ్రామస్థాయి నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేసి పంచాయతి, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓటమి పాలు చేయాలని మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత కోరారు. స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. నిరంతరం పార్టీ కొరకు, పార్టీ శ్రేణుల కొరకు పని చేసే ప్రజాదరణ కలిగి ఉన్న నాయకులనే స్థానిక ఎన్నికల్లో పోటీకి నిలబెట్టుకోవాలన్నారు. ఇందుకొరకు ఎవరికోసమో ఎదురు చూడకుండా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలే సమావేశమై అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో జెడ్పీటిసి అభ్యర్థుల విషయంలో సర్వే కొనసాగుతున్నదన్నారు. అయితే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉన్నదన్న ధీమాతో బిఆర్ఎస్ శ్రేణులు ఆదమరచి వ్యవహరించవద్దని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళుతుండాలని కోరారు. స్థానిక ఎన్నికలు ఐపోతే ఇందిరమ్మ ఇళ్ల మాట మరిచిపోవాల్సిందేనన్నారు. రైతన్నలకు నేడు యూరియా దొరకని పరిస్థితిలో పాతకథే మొదలైందన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం ఎలా ఉండెనో ఇప్పటి పరిస్థితి ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిధులు ఢిల్లీకి పోతున్నాయని, నీల్లు ఆంధ్రకు పోతున్నాయంటూ ఎద్దేవా



చేసారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోతే గోసపడతామని కెసిఆర్ అడుగడుగునా హెచ్చరించినా పట్టించుకోని ప్రజలు నేడు నిజం తెలుసుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కష్టపడాలన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్దిని చెప్పుకోవాలన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు గ్రామాల్లో రచ్చబండలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఇక బిఆర్ఎస్ శ్రేణులను కేసులపాలు చేస్తున్న పోలీసులు తగినమూల్యం చెల్లించుకునే రోజులు వస్తాయని, ఏ అధికారి ఇబ్బందికి గురి చేసినా రాబోయే రోజుల్లో అరుణాచల గిరిప్రదర్శన చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి ఎండి కాసిం, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లతో పాటు జలగం సంపత్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, ఆరె వీరన్న, బోడ కిషన్, నర్సింహానాయక్, మన్మోహన్‌రెడ్డి, మోతీలాల్, కటార్‌సింగ్, చీదురు వెంకన్న, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోటీ చేసే వారికి పార్టీ ఫండ్ ఇవ్వాలి

**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థులకు పార్టీ ఫండ్ అందజేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన చేసిన ఈ డిమాండ్ ప్రత్యేకతను సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు ఓట్ల కోసం విచ్చలవిడిగా డబ్బు వెదజల్లే పరిస్థితి ఉన్నందున వారిని ధీటుగా ఎదుర్కోవడానికి బిఆర్ఎస్‌పార్టీ నుండి బిఫామ్ అందజేసే అభ్యర్థులకు ఖచ్చితంగా పార్టీ ఫండ్ అందజేసి ఆదుకోవాలని, ఈ విశయాన్ని పార్టీ పెద్దలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారే ఉన్నందున ఈ ప్రతిపాదన అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్‌ను వీడిపోయిన వారు స్థానిక ఎన్నికల వేళ మళ్లీ బిఆర్ఎస్ వైపు చూసే అవకాశముందని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకోవద్దని కోరారు. వారి వల్ల పార్టీకి నష్టమే తప్ప లాభం ఉండబోదన్నారు. ఎన్నికల షెడ్యూలు రాగానే జిల్లాకు చెందిన పార్టీ పెద్దలు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి విజయావకాశాలు ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయాలని, సమయానుకూలంగా భజన చేసే వారికి, పైరవీలు చేసేవారికి అవకాశం ఇస్తే ఎన్నికల్లో పార్టీకి నష్టం తప్పదని అన్నారు. ఇదిలా ఉండగా కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కొంతమంది మండల నాయకులు పార్టీ శ్రేణులను పట్టించుకోవడం లేదంటూ వాపోయారు. మండల నాయకుల మధ్య సమన్వయం లేని కారణంగా కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. స్థానిక ఎన్నికల్లో కలిసి పని చేస్తామని మండల నాయకులు ఈ వేదిక మీద ప్రతిజ్ఞ చేయాలని డిమాండ్ చేయడం గమనార్హం! కాగా మండల నాయకుల మధ్య బేధాభిప్రాయాలున్నాయన్న వాదన వాస్తవం కాదని, కార్యకర్తలు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని భరత్‌కుమార్‌రెడ్డితో పాటు పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి కవర్ చేసే ప్రయత్నం చేసారు.



## అజ్ఞాతంలో 15 ఎండ్ల అమరత్వానికి 25 ఏండ్లు

**కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త**

అజ్ఞాతంలో 15 ఏండ్లు అమృత్వానికి 25 ఏండ్లు బండి అల్లూరు దేవన్న , భరత్ మరియు జార్జ్ అని చిట్టబోయిన యాకన్న మరియు బండి పెద్ద కుమార్ అన్నారు. బుధవారం చరవాణి ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరత్ నూనుగు మీసాల వయసు విప్లవ ఉద్యమంలో వెళ్లి ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో దళ కమాండర్ స్థాయి నుండి జిల్లా మరియు రాష్ట్ర నాయకులుగా ఎదిగి విప్లవ నిర్మాణానికి పార్టీలో చాలా క్రమశిక్షణ అంకిత భావం గల కార్యకర్తగా తను సరసన పెళ్లి గ్రామంలో 2000 జూన్ 19న మరణించే వరకు కూడా తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిజాయితీగా పనిచేశాడన్నారు భరత్ మన నుండి దూరమై ఈనెల 19 నాటికి 25 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. ఈ సందర్భంగా మృతవీరుని స్వగ్రామం ఎం చగూడెంలో ఈనెల 19 న బంధుమిత్రుల ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ విప్లవ మిత్రులు మేధావులు వివిధ పార్టీల నాయకులు హాజరై ప్రసంగిస్తారు. మృతవీరుని స్వగ్రామంలో జరిగే స్మృతి సభలో భరత్ విప్లవోద్యమంలో అసువులు బాసిన వీరులను స్మరిస్తూ భవిష్యత్తులో ఈ దేశంలో మారుతున్న సమాజానికి అనుగుణంగా విప్లవం విజయానికి ఏ విధంగా కృషి చేయాలో ఏదో మతనం జరిగే విధంగా భరత్ 25 ఏండ్ల అమరత్వం సాక్షి గా జరగాలని, మీ సభను విజయవంతం చేయాలని విప్లవ సానుభూతిపరుల్ని మేధావుల్ని కోరుతున్నాం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## గిరిజనేతర్లు కు విద్యుత్ షాక్.

**. కొత్తగూడ ఆగస్టు 26 ప్రభాతవార్త**

గంగారం మండలాల్లో కొన్ని ఏండ్ల నుండి నివాసం ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనేతర్లుకు విద్యుత్ షాక్ తగిలింది. వ్యవసాయం చేసుకోవడానికి విద్యుత్ అవసరం ఉన్న నేపథ్యంలో రైతులు డీడీలు తీశారు. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం డీడీ లను తిరస్కరిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్నారు.మీ భూములకు ఎలాంటి ఆధారాలు లేవని, మీకు విద్యుత్ సరఫరా చేయలేమని చెప్పేస్తున్నారు. గత ప్రభుత్వం నిరక్ష ్యం వల్లే జరిగిందని, అప్పుడున్న మంత్రిని కలిస్తే కూడా ఎలాంటి స్పందన లేదని బాధలు తెలుపుతున్నారు. మంత్రి సీతక్క స్పందించి వ్యవసాయానికి విద్యుత్ ఇచ్చే విధంగా ఆదుకోవాలని గిరిజనేతర రైతులు వేడుకుంటున్నారు.

## గూడూరులో ఆదివాసీ సంఘాల రిలే దీక్షలు



**గూడూరు, జూలై 16, ప్రభాతవార్త**

ఏజెన్సీ ఉద్యోగాల చట్టం చేయాలన్న డిమాండ్‌తో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రిలేదీక్షల శిబిరాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వర్‌రావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఆదివాసీల హక్కులను కాదనే అధికారం ఈ దేశంలో ఎవరికీ లేదని, ఆదివాసీల కోసం ప్రత్యేకించబడిన రాజ్యాంగంలోని 5, 6వ షెడ్యూల్స్‌ను అమలు చేయాల్సిన భాధ్యత పాలకపార్టీలపై ఉందని అన్నారు. ఆదివాసీల స్వతంత్ర మనుగడ కొరకు ఏర్పాటు చేసిన చట్టాలను, రూపొందించిన జిఓలను పకడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. జిఓనం3 రద్దుపై కేంద్ర, రాష్ట్ర పాలకులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. షెడ్యూలు ఏజెన్సీలో 29 శాఖల జిఓలను కలిపి ప్రత్యేక చట్టాలను చేయాలని, ఏజెన్సీ ఉద్యోగాల నియామకాల జిఓలను పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. పార్లమెంటులో ఏజెన్సీ షెడ్యూలు చట్టం చేయించేందుకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం కొరకు వెంటనే ట్రైబల్ అడ్వయిజరీ కమిటీని సమావేశపరవాలని కోరారు. లేనితీరుకు తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎఎస్‌పి, ఎఐడబ్ల్యూసిఎ, ఎఐఎఎఫ్, ఎటిఎఫ్, ఎటిఎ, ఎఎస్‌యు సంఘాల నాయకులు కొట్టెం ముఖర్జీ, బొల్లి సారయ్య, సిద్దబోయిన భాస్కర్, లింగాల కిరణ్, పడిగె నాగేశ్వర్‌రావు, వజ్రయ్య, మల్లేష్, సునీల్, నాగేష్, దేవేందర్, నరేష్, శ్రీను, మంగయ్య పాల్గొన్నారు.

## టీబి వ్యాధిని నిర్ములించడంలో ప్రవేయిట్ వైద్యుల సహకారం ఎంతో అవసరం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో టీబీ వ్యాధిని నిర్మూలించడలో ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, సింగరేణి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబిని నిర్మూలించడంలో ప్రైవేటు వైద్యుల పాత్ర ఎంతో అవసరమని అన్నారు. జిల్లాలో టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతోపాటు ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1695 మందికి పరీక్షలు నిర్బహించారని తెలిపారు. జూన్ 9 జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల్లో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయాల్సి ఉన్నదని, ఐదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్ రే కేంద్రాలున్నాయని, వీటి వల్ల నిర్ణీత వ్యవధిలో పరీక్షలు పూర్తి చేయలేకపోతున్నామని కాబట్టి ప్రయివేటు వైద్యులు, ఎక్స్ రే కేంద్రాల నిర్వాహకులు సహకారం అందించాలని సూచించారు. టీబీ వ్యాధి గ్రస్థులను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీబీ నిర్ధారణలో ఎక్స్ రే, నాట్ పరీక్షలు చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే గుర్తించిన కేసులను డిజిటల్ నిక్షేపణ యాప్ (వి।రీళీబీతి)్రలో నమోదు చేయాలని, వ్యాధి గ్రస్థులకు పోషకాహారం అందించే లక్ష్యంతో నిక్షయ పోషణ యోజనకు మద్దతు ఇవ్వాలని వైద్యులను కోరారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ సోకిన వ్యక్తులనుగుర్తించిన వారి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల సమాచారం మేరకు రోగి నివసించే ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టి, మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధి వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా నవీన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర్లు, ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీదేవి, డా ఉమారాణి, ఐఎంఎ ప్రెసిడెంట్ డా కిరణ్ కుమార్, సింగరేణి సూపరింటెండెంట్ డా గోపి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, డెమో శ్రీదేవి, ఎక్స్ రే యూనిట్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కె-హబ్‌ను సందర్శించిన టీ-హబ్ ప్రతినిధులతో కేయూ వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :



టీ-హబ్ ప్రతినిధుల కె-హబ్‌సందర్శన- హైదరాబాద్‌లోని టీ-హబ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలూకా, న్యాట్‌సాఫ్ట్ డైరెక్టర్ బెంజమిన్ తదితరులు బుధవారం కాకతీ య విశ్వవిద్యాలయంలోని కె-హబ్‌ను సందర్శించారు. ఈ సందర్శన గతవారం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రుసా నోడల్ ఆఫీసర్ ఆర్. మల్లికార్జున రెడ్డి, హైదరాబాద్ టీ-హబ్ పర్యటనకు కొనసాగింపుగా జరిగింది. టీ-హబ్ కాకతీయ విశ్వవిద్యాలయం మధ్య అవగాహనా ఒప్పందం కుదుర్చుకునే దిశగా ఈ పరస్పర పర్యటనలు జరుగుతున్నాయని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా టీ-హబ్ ప్రతినిధులు, కె-హబ్‌లో అందుబాటులో ఉన్న ప్రస్తుత వసతులు, మౌలిక సదుపాయాలు, స్టార్టప్ సంస్థల అభివృద్ధికి అనుకూలంగా ఉండే సాంకేతికత, శాస్త్రీయ వాతావరణాన్ని సమీక్షించారు. అంతేకాక, ఆవిష్కరణలకు అవసరమైన మద్దతు, అవకాశాలపై కూడా చర్చలు జరిపారు. త్వరలో కాకతీయ విశ్వవిద్యాలయం - టీ-హబ్ మధ్య అవగాహనా ఒప్పందం కుదుర్చుకోనుందని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, టీ-హబ్ డైరెక్టర్ ఆచార్య టి.సవితా జ్యోత్స్న, డెవలప్మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, బొల్లం కిరణ్‌కుమార్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

### - పిల్లల అవసరాలకు తగినట్లుగా వసతులు ఉండాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సమాజంలో మనోస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవితకేంద్రాలు శిక్షణనందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్‌లోని జడ్పీహై స్కూల్ ప్రాంగణంలో ఉన్న భవితకేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవితకేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి పిల్లల సామర్థ్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించి కొన్ని మార్పులు చేయాలని ఆర్ అండ్ బి డి.ఈ సతీష్‌కి కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని భవిత కేంద్రాలలో మౌళిక వసతులను మెరుగుపరిచేందుకు నిధులను



మంజూరు చేశామన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాలను మెరుగుపరచడంలో భవితకేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, దివ్యాంగ పిల్లలు సమాజంలో మరింత చురుగ్గా పాల్గొనేలా, స్వతంత్రంగా జీవించేలా దోహదపడతాయన్నారు. అన్ని భవిత కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఎంఈఓలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పిల్లలకు కొత్త ఆట వస్తువులను అలాగే కృత్యాధారిత అభ్యసన పుస్తకాలను మార్చ్‌లో పంపిణీ చేశామన్నారు. త్వరలో డిజిటలైజేషన్‌కి కూడా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు. సాధారణ విద్యార్థులతో పాటు భవిత కేంద్రాలలో ఉండే పిల్లల విద్యకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అన్ని భవిత కేంద్రాలలో పిల్లల విద్యకి తగ్గట్టు అలాగే వారికి నచ్చే విధంగా ఆకర్షణీయంగా ఉండేలా పెయింటింగ్ లు వేపిస్తున్నా మన్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్స్ నిర్మాణాలు ఉండాలన్నారు. భవిత కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలన్నారు . ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంపీడీవో, జడ్పీస్కూల్ ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన కొత్తరేషన్‌కార్డుల పంపిణీ

### - ప్రజాసంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

### - నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా

### - చిరకాల వాంఛ నెరవేరింది

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా జనగామ జిల్లాలో ఆహారభద్రత కొత్తరేషన్‌కార్డులను పంపిణీ ప్రారంభమైనట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం జాఫర్గడ్ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ఆహారభద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నడుస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేదలు రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి రేషన్ కార్డులను పంపిణి చేసి మనస్తైర్యాన్ని అందించాలని ఈనెల 14న సీఎం రేవంత్‌రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా జనగామ జిల్లాలోని జఫర్ఘడ్ మండలంలో కొత్తరేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కాగా, ఈరోజు ఒక పండుగ వాతావరణం నెలకొందని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు తిరుగుతూ ఇబ్బందులు పడే వారని, ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలనలో, మీ సేవలో అలాగే నేరుగా అధికారులకు రేషన్ కార్డు మంజూరుకోసం వచ్చిన దరఖాస్తుల విచారణ అనంతరం అర్హులైన వారికి పంపిణి చేస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొట్టమొదటిగా పేద లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణి చేసేందుకు కృషి చేసిన కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. పేదలకోసం వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నేడు మహిళలు ఎంతో ఆనందంగా వారిఅవసరాల కోసం ఉచితబస్సు సౌకర్యాన్ని వాడుకుంటూన్నారని, అలాగే పేద వాళ్ళకు 200యూనిట్‌ల వరకు కరెంట్‌ను ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పేద వాళ్ళుకూడా కడుపు నిండా అన్నం తినాలని ఆహార భద్రతకార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణి చేస్తున్నామన్నారు. ఇది చరిత్రలో మిగిలిపోయే నిర్ణయమన్నారు. ఇల్లులేని నిరుపేదోళ్లకు ఇల్లు మంజూరు చేసి ప్రతీ ఇంటికి 5లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. అర్హులై ఉండి, ఇల్లు మంజూరు కానీ వాళ్ళు ఇంకా ఉన్నారని, వారికికూడా రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలు కేవలం మన తెలంగాణ లోనే జరుగుతున్నాయన్నారు. రైతులను అప్పుల ఊబిలో నుండి బయటకు తీసుక రావాలని, పంట రుణాలు అందించామని, సన్నాలని పండించాలని ప్రభుత్వం రైతుకు క్వింటాల్‌కి 500 బోనస్ కూడా ఇస్తుందన్నారు. త్వరలోనే అర్హులైన వారికి వితంతు, వృద్ధాప్యపెన్షన్‌లను అందిస్తామన్నారు. 8లక్షల కోట్ల అప్పుఉన్నా సంక్షేమ పథకాలను ఆపకుండా ప్రభుత్వం ముందు కు తీసుకుపోతున్నదన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంకి పెద్ద ఎత్తున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. త్వరలోనే అన్ని రోడ్లకు మరమ్మత్తులు చెపడతామని, డబల్ రోడ్ నిర్మాణాలు జరుగుతాయాన్నారు. వచ్చే రెండునెలల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. సంవత్సరం లోపు నియోజకవర్గ రూపు రేఖలు మారుతాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ఎందరో నిరుపేదల చిరకాల వాంచ నెరవేరిందన్నారు. రెండు విడుతలలో రేషన్ కార్డులను అందించేందుకు కార్యాచరణను మొదలుపెట్టామన్నారు. మీ సేవలో పెండింగ్‌ఉన్న దరఖాస్తులతోపాటు రెగ్యులర్‌గా వచ్చే దరఖాస్తులను కూడా విచారించామని, అలాగే ప్రజాపాలన, గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈరోజు నుంచి జిల్లాలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని విధాలుగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందించే విధంగా అధికారులు కృషి చేశారన్నారు. జాఫర్గడ్ మండలంకి సంబంధించి 648కొత్త రేషన్‌కార్డు లను పంపిణి చేస్తున్నామన్నారు. అలాగే 859మందిని కొత్తగా రేషన్‌కార్డులో చేర్చామన్నారు. ఒక్క జఫర్గడ్ మండలంలో . 7లక్ష 49వేల కేజీల సన్నబియ్యం పంపిణి చేస్తున్నామన్నారు. జిల్లా మొత్తం 1,63,283 కార్డులు ఉండగా 7,604మందికి కొత్త రేషన్ కార్డులు 14880మందిని కొత్తగా రేషన్ కార్డులో నమోదు చేశామన్నారు. ఇది నిరంతరం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మండలంలోని ఇంటర్ కాలేజ్‌లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మొక్కలను నాటారు. మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, ఆర్డిఓ, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.